




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:236 ఆదివారం ,19-10-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


## ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం

**(న్యూఢిల్లీ నుంచి)**

ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. దేశ రాజధానిలోని రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రికి ఎదురుగా ఈ నివాస సముదాయం ఉంది. ఇందులో పలువురు రాజ్యసభ, లోక్‌సభ ఎంపీల నివాసాలు ఉన్నాయి.బాబా ఖరాగ్ సింగ్ మార్గ్‌లోని బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం అందుకున్న అధికారులు 14 ఫైరింజన్లను మోహరించారు.

## నాగార్జునకొండను సందర్శించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయపురిసౌత్: అక్టోబర్ 18 శనివారం (లక్ష్యం న్యూస్)**



పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు.తెలంగాణ పర్యాటక శాఖ లాంచీ లో గవర్నర్ నాగార్జున కొండకు చేరుకున్నారు.మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు,9 అడుగుల బుద్దుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం,అశ్వమేధ శాల, స్నానాల గట్టు ను సందర్శించారు.నాగార్జున కొండ చరిత్ర గురించి మ్యూజియం క్యూరేటర్ కమల్ హాసన్ గవర్నర్ కు వివరించారు.అనంతరం గవర్నర్ హిల్ కాలనీ లో విజయ విహార్ కు చేరుకొని అక్కడ బస చేశారు.గవర్నర్ పర్యటన నేపథ్యంలో పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు నేతృత్వంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

## మంత్రి నారా లోకేశ్

# ఆస్ట్రేలియా పర్యటన

**అమరావతి, అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**

ఏపీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఆ దేశ ప్రభుత్వం నుంచి అందిన ప్రత్యేక ఆహ్వానం మేరకు, ఈ నెల 19వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఆయన 6 రోజుల పాటు అధికారిక పర్యటన చేపట్టనున్నారు. ఏపీ లో మానవ వనరులు, సాంకేతిక రంగాల్లో అభివృద్ధిని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం, తమ 'స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్'లో పాల్గొనాల్సిందిగా మంత్రి నారా లోకేశ్ ను ఆహ్వానించింది. ఈ మేరకు ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఇటీవలే ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ ప్రధానంగా 2 కీలక అంశాలపై దృష్టి సారించనున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్ నగరాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు. దీంతోపాటు అక్కడి విశ్వవిద్యాలయాలను సందర్శించి, అధునాతన విద్యావిధానాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణపై అధ్యయనం చేయనున్నారు.పర్యటనలో భాగంగా లోకేశ్ ఆస్ట్రేలియాలోని పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులతో సమావేశమవుతారు. స్కిల్స్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూ గిల్స్, ఇన్నొవేషన్ అండ్ టెక్నాలజీ మంత్రి అనౌలాక్ చాంతివోంగ్, విక్టోరియన్ స్కిల్స్ మంత్రి బెన్ కరోల్ వంటి ప్రముఖులతో భేటీ కానున్నారు. అలాగే, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా, ఆస్ట్రేలియా ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులు, వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో సమావేశమై రాష్ట్రంలో




పెట్టుబడి అవకాశాలను వివరిస్తారు.వీటితో పాటు యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్ వేల్స్, వెస్ట్రన్ సిడ్నీ యూనివర్సిటీ, గ్రిఫిత్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ వంటి ప్రముఖ విద్యాసంస్థలను సందర్శిస్తారు. రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనపై కూడా ఈ పర్యటనలో దృష్టి సారించనున్నారు. ఏపీలో అత్యాధునిక స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై అక్కడి ప్రముఖ ఆర్కిటెక్ట్‌లతో చర్చలు జరపడంతో పాటు మెల్‌బోర్న్, విక్టోరియా క్రికెట్ మైదానాలను పరిశీలిస్తారు. ఈ నెల 19న సిడ్నీలో జరిగే తెలుగు ప్రవాసుల సమావేశంలో కూడా ఆయన పాల్గొంటారు. 24వ తేదీ రాత్రికి తన పర్యటన ముగించుకుని, 25న తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

## ఆంధ్రప్రదేశ్ లో

### బుధవారం నుంచి భారీవర్షాలు



**అమరావతి, అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) ఒక హెచ్చరిక జారీ చేసింది. బుధవారం నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం దీనికి కారణంగా పేర్కొంది.ఈ మేరకు ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరాలను వెల్లడించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇది మరింత బలపడి గురువారం నాటికి దక్షిణమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారవచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపారు.దీని ప్రభావంతో ఆదివారం నుంచే పలు ప్రాంతాల్లో వర్షాలు మొదలవుతాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వివరించారు.ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. ఉరుములు, మెరుపులతో వర్షం పడుతున్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని హెచ్చరించారు. సురక్షితమైన భవనాల్లో ఉండటం శ్రేయస్కరమని తెలిపారు.కాగా, శనివారం సాయంత్రం 5 గంటల సమయానికి రాష్ట్రంలో పలుచోట్ల వర్షపాతం నమోదైందని ఏపీఎస్‌డీఎంఏ తెలిపింది. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 49.7 మిల్లీమీటర్లు, కృష్ణా జిల్లా ఘంటసాలలో 44.7 మిల్లీమీటర్లు, తిరుపతి జిల్లాలో 27.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వెల్లడించింది

## పండుగ వాతావరణంలో

# ధాన్యం సేకరణ..

### - రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనలు







**విజయవాడ, అక్టోబర్ 18: (లక్ష్యం న్యూస్)**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోలు కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ సూచించారు. విజయవాడలోని హోటల్ వివాంతలో శనివారం మంత్రి అధ్యక్షతన అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ జరిగింది. ఈ వర్క్‌షాప్‌ను ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ సంయుక్తంగా నిర్వహించారు.మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది ధాన్యం కొనుగోలు సమయంలో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ఈ ఏడాది ముందస్తు ప్రణాళికలతో పరిష్కరించుకోవాలని సూచించారు. ముఖ్యంగా గన్ని బ్యాగులు, లేబర్, ట్రాన్స్‌పోర్ట్ వంటి సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. గన్ని బ్యాగ్స్ సరఫరాలో దళారులను అరికట్టడానికి జాయింట్ కలెక్టర్లు చొరవ తీసుకోవాలని, దీనికి సంబంధించి జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేక SOP విడుదల చేస్తామని తెలిపారు.PDS బియ్యం రీసైక్లింగ్‌కు వ్యతిరేకంగా రైస్ మిల్లర్లు ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులను మంత్రి తెలిపారు.. ఈ అంశాన్ని అగ్రిమెంట్లలో స్పష్టంగా పొందుపరచాలని ఆదేశించారు. FCI కు 60 రోజుల్లో బియ్యం సరఫరా చేసే రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తామని, ప్రతి అంశం డాష్‌బోర్డులో అందుబాటులో ఉంటుందని చెప్పారు. పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన అధికారులు పిలుపునిచ్చారు.గత ఏడాది అకాల వర్షాల కారణంగా 30,000 టార్పాలను పంపిణీ చేసినట్లు గుర్తు చేస్తూ, ఈసారి కూడా అవసరాన్ని బట్టి ముందస్తుగా టార్పాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యం విక్రయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం "ఫార్మర్ ఫ్రెండ్లీ" విధానాల ద్వారా రైతులకు స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించామని చెప్పారు.రైతులు సులభంగా వాట్సాప్‌లో "%ఎ×%" పంపడం ద్వారా ధాన్యం విక్రయ ప్రక్రియలో చేరే సౌకర్యాన్ని కల్పించామని, విక్రయించిన 24 నుండి 48 గంటలలోపే రైతు ఖాతాల్లో నగదు జమ చేసిన విషయాలను గుర్తు చేశారు.ఈ వర్క్‌షాప్‌లో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ), సివిల్ సప్లై కార్పొరేషన్ VC & MD ఢిల్లీ రావు (IAS), వ్యవసాయ శాఖ ఎండి మంజీర్ జిలాని, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్. గోవిందరావు, FCI GM విజయ్ కుమార్ యాదవ్, RTGS CEO ప్రసంగించారు.కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లై DM\T, DSOలు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బ్రహ్మోస్ రేంజ్‌లో

## పాక్‌లో ప్రతి అంగుళం..




**(లక్నో నుంచి)**

దాయాది దేశం పాకిస్థాన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్ ఇచ్చారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ క్షిపణుల రేంజ్‌లోనే ఉందని అన్నారు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను ఆయన శనివారం నాడు సందర్శించారు. ఇక్కడ మొదటి విడత తయారైన బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి ఆయన అప్పగించారు.ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన భారత సాయుధ బలగాలను రాజ్‌నాథ్ ప్రశంసించారు. అయితే ఇది కేవలం ట్రయిలర్ మాత్రమేనని అన్నారు. దేశంలోని క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశాలు తప్పించుకోలేవన్నారు'విజయం ఇకపై మనకు చిన్న సంఘటన కాదని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. విజయం మన అలవాటుగా మారింది. మన శత్రువులు ఇకెంతమాత్రం బ్రహ్మోస్ నుంచి తప్పించుకోలేరనే ధీమా దేశ ప్రజల్లో కలిగింది. ఇప్పుడు పాక్‌లో అణువణువు బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉంది' అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు.బహ్మోస్ కేవలం ఒక క్షిపణి మాత్రమే కాదని, దేశంలో పెరుగుతున్న స్వదేశీ సాంకేతికత, సామర్థ్యాలకు నిదర్శనమని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వేగం, కచ్చితత్వం, శక్తి ముప్పేటగా రూపొందిన ప్రపంచంలోనే ఉత్తమ క్షిపణి ఇదని అభివర్ణించారు. భారత సాయుధ బలగాలకు బ్రహ్మోస్ 'వెన్నెముక'గా మారిందన్నారు

## అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు

# సీఎం చంద్రబాబుకు ఆహ్వానం





### - ముఖ్యమంత్రిని కలిసిన కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి

**అమరావతి, అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**

కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానించారు. సీఎం చంద్రబాబును కడప అమీన్ పీర్ దర్గా పిఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ కలిసి ఆహ్వానం అందించారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఈ ఉర్సు మహోత్సవాలు వచ్చే నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నాయని... ఈ ఉర్సు మహోత్సవాలకు తప్పనిసరిగా హాజరుకావాలని ముఖ్యమంత్రిని కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఏ విధంగా జరుగుతున్నాయని సీఎం వారిని అడిగి తెలుసుకున్నారు. ఉర్సు మహోత్సవాలకు సహకారం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహమ్మద్ అలీ ఖాన్, బాఖీ ఉల్లాఖాన్ తదితరులు ఉన్నారు.

## గ్రామ, వార్డు

# సచివాలయ సిబ్బంది విధులు ..

**అమరావతి, అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**




ఏపీ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది విధుల నిర్వహణపై కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఒకే సమయంలో వివిద శాఖలు వేర్వేరు పనులు అప్పగించడం వల్ల సిబ్బందికి కలుగుతున్న ఇబ్బందులపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ప్రభుత్వం నిర్దిష్టమైన జాబ్ చార్ట్‌ను విడుదల చేసింది. ఏ శాఖ అయినా ఈ ఆదేశాలకు విరుద్ధంగా కొత్త ఉత్తర్వులు జారీ చేస్తే అవి రద్దైనట్లుగా పరిగణిస్తామని స్పష్టం చేసింది. ఇకపై ఒకేసారి పలు పనులు అప్పగించాల్సిన పరిస్థితుల్లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారుల సూచనల మేరకు, కలెక్టర్ అనుమతితో ప్రాధాన్యతను నిర్ణయిస్తారని ఉత్తర్వులో ప్రభుత్వం పేర్కొంది.

**ప్రభుత్వం విడుదల చేసిన సాధారణ జాబ్ ఛార్ట్**

- గ్రామ, వార్డు స్థాయి అభివృద్ధి ప్రణాళికల పనులన్నింటిలో పాల్గొనాలి
- ప్రభుత్వ పథకాల సమర్థ అమలుకు, విస్తరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి
- ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పరిధిలోని పౌరుల సమాచారాన్ని సేకరించాలి
- ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను ప్రజల ఇళ్ల వద్దకే చేరవేయాలి
- సచివాలయాల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారాన్ని నిరంతరం పర్యవేక్షించాలి
- విపత్తు సమయాల్లో అత్యవసర విధులు నిర్వర్తించాలి
- ప్రభుత్వం అప్పగించే ఏ విధులైనా సమయానుసారం నిర్వర్తించాలి
- నిర్ణయించిన పరీక్షలకు అర్హత సాధించాలి

జిల్లా కలెక్టర్లు లేదా నియామకాధికారులు ఈ జాబ్ ఛార్ట్ అమలు పర్యవేక్షణ బాధ్యతను తీసుకుంటారని ప్రభుత్వం పేర్కొంది. విధులు నిర్వర్తించకపోతే సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఆదేశాల్లో స్పష్టం చేసింది.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక
ఆదివారం ,19-10-2025

# చౌక అయిన సౌర విద్యుత్ను సద్వినియోగం చేసుకోండి



**గుంటూరు అక్టోబర్ 18 లక్ష్యం ప్రతినిధి**
జీఎస్టీ 12 నుండి 5% తగ్గింపుతో సౌర విద్యుత్ ఏర్పాటు సులభమైందని, చౌక్ అయిందని జిల్లా కలెక్టర్ అన్సారియా,ఎమ్మెల్యేలు నసీర్ ,రామాంజనేయులు అన్నారు. శనివారం రెడ్ క్యాప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ ,ఎమ్మెల్యేలు నజీర్, రామాంజనేయులు మాట్లాడారు .సూపర్ సేవింగ్స్, సూపర్ జిఎస్టి అన్ని రంగాల్లో వరంల మారిందన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం కింద ప్రతి ఇంటిలో, కాంప్లెక్స్ పైన సౌర విద్యుత్ ఏర్పాటును ఇప్పటివరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం జీఎస్టీ తగ్గింపుతో సూర్యఘరపథకం కింద నిర్మించే విద్యుత్ ఏర్పాటు ప్రక్రియ ఖర్చు మరింత తగ్గుతుంది అన్నారు. తద్వారా యజమానులు తమ వినియోగించుకున్న విద్యుత్ పోను ,మిగిలిన విద్యుత్తునునెట్ మీటరింగ్ద్వారా గ్రిడ్డుకు అమ్ముకోవచ్చన్నారు .ప్రస్తుత జిఎస్టి తగ్గింపుతో ఇంధన వనరుల నియంత్రణ సాధ్యమవుతుందని కలెక్టర్ అన్సర్ యఎమ్మెల్యేలు నసీర్, రామాంజనేయులు వివరించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై జిల్లా కోర్టు రోడ్ లోని రెడ్ క్యాప్ కార్యాలయంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు.

# దీపావళి వెలుగులు... ప్రమాదాలు కాకూడదు



**మంగళగిరి అక్టోబర్ 18 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
దీపావళి టపాసులు కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండి, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష విజ్ఞప్తి చేశారు. దీపావళి పర్వదినం సందర్భంగా బాణాసంచా వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. దీపావళికి దీపాలు వెలిగించుకోవడంతోపాటు క్రాకర్స్ కాల్చడం ఆనవాయితీ అని, జాగ్రత్తలు పాటించకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. దీపావళి టపాసులు కాల్చే సమయంలో ప్రమాదవశాత్తు శరీరం కాలితే ఐస్ పెట్టడం, పసుపు రాయడం వంటివి చేయరాదని, రన్నింగ్ వాటర్ కింద కాలిన భాగాన్ని ఉంచాలన్నారు. కాలిన చోట వచ్చే బొబ్బలను చిదిపితే ఇన్ఫెక్షన్ పెరుగుతుందన్నారు. టపాసులు కాల్చే సమయంలో వచ్చే పొగకు ఆస్తమా, శ్వాస సంబంధిత సమస్యలు ఉన్న రోగులు, గర్భిణీ మహిళలు దూరంగా ఉండాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించని టపాసులు కాల్చాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో పసిపిల్లలు, పిల్లల చెవులలో దూదులు పెట్టాలని, లేనిపక్షంలో లేతగా ఉండే కర్ణభేరి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. కంటికి సంబంధించి ప్రమాదం జరిగినప్పుడు వెంటనే కళ్ళను నీటితో శుభ్రంగా కడగాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో లూజ్ గా ఉండే కాటన్ దుస్తులు, కంటికి గ్లాసులు, కాళ్లకు చెప్పులు ధరించడంతోపాటు పక్కనే నీటి బక్కెట్ ను ఉంచుకోవాలన్నారు. ప్రమాదం జరిగి శరీరంపై మంటలు ఎక్కువ అవుతున్నప్పుడు వాటిపై నీళ్లు పొయ్యరాదని అపోహ సరైంది కాదని, వెంటనే శుభ్రమైన నీటిని పోస్తే మంటలు అదుపులోకి వచ్చి శరీరం లోపలి వరకు కాలకుండా మనిషి బ్రతికే అవకాశం ఉంటుందన్నారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో తల్లిదండ్రులు పక్కనే ఉండి గమనిస్తూ ఉండాలన్నారు. ప్రమాదం పెద్దదైతే సమీపంలోని ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వం అందజేసే ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష అన్నారు.

## బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో

# 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి




**గుంటూరు అక్టోబర్ 18 లక్ష్యం ప్రతినిధి**
బీసీలకు 42 శాతం కోటకు ఉన్న అడ్డంకులు తొలగిపోయే వరకు ,స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి ప్రభుత్వం నిలిపివేయాలని అఖిలభారత ఓ బి సి జాతీయ అధ్యక్షులు వరప్రసాద్ కోరారు. కలెక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు .జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఇటీవల తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కోటకు హైకోర్టు స్టే విధించింది. అన్నారు పూర్తిస్థాయి వాదనలు వినకుండా స్టే ఇవ్వడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు బిల్లు పెట్టి ఆమోదించాలన్నారు. కోర్టు అడ్డంకులు తొలగిపోయి 42% కోట అమల్లోకి వచ్చిన తర్వాతనే ,స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని వరప్రసాద్ డిమాండ్ చేశారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ చట్టానికి సవరణలు చేసి ఎన్నికలను వాయిదా వేయాలన్నారు. ఏకపక్షంగా ముందుగానే ఎన్నికలు నిర్వహిస్తే చట్టపరంగా ,న్యాయపరంగా అడ్డుకుంటామని వరప్రసాద్ హెచ్చరించారు.

# ప్లాస్టిక్ వాడొద్దు-ప్రాణాలు తీయొద్దు



కాలుష్యంపై పోరాటం మనందరి బాధ్యత: ఎంఈఓ నరసింహారావు. ప్లాస్టిక్ వాడొద్దు-ప్రాణాలు తీయొద్దు అని, కాలుష్యంపై పోరాటం మనందరి బాధ్యత అని మండల విద్యాశాఖాధికారి నరసింహారావు అన్నారు. ప్రతి నెలా మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛత దినోత్సవాన్ని మండలంలోని అధికారులందరితో పాటు నాయకులు మరియు గ్రామస్థులు కలిసి నేడు నిర్వహించనట్లు ఆయన పేర్కొన్నారు.స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి అవసరమని దాని కోసం పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ప్రోత్సహించడం, మొక్కలు నాటడం, "కార్ ఫ్రీ / బైక్ ఫ్రీ డే" జరపడం, సోలార్ వంటి రిన్యూవబుల్ ఎనర్జీ వినియోగం, పరిశ్రమల్లో పరిశుభ్రమైన పద్ధతులు, పంట అవశేషాలు కాల్చడాన్ని నివారించడం, గాలి కాలుష్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, కాలుష్యాన్ని తగ్గించి ఆరోగ్యవంతమైన జీవన వాతావరణం కల్పించాలని తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యొక్క ఒక ప్రధాన కార్యక్రమమని, రాష్ట్రంలో పరిశుభ్రమైన, ఆకుపచ్చ మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యమని ర్యాలీలో నినాదాలు చేయించారు. పాఠశాలల్లో విద్యార్థులు మరియు సిబ్బందిలో పరిశుభ్రత, పరిశుభ్రత మరియు పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యాల్లో మరొక భాగమని పేర్కొన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఈవోపిఆర్డీ పగడాల ముక్కంటి, ఉప తహశీల్దార్ జానీ బాషా, సీనియర్ అసిస్టెంట్ బాషా, సచివాలయ అధికారులు మేకల ప్రియదర్శిని, శ్రీలక్ష్మి, వినీలా, రమాదేవి, గాలిబ్ షా, నాయకులు పగడాల శ్రీనివాసరావు, చొక్కా మల్లికార్జునరావు, దుడుకు రామారావు, కొజ్జా శ్రీనివాసరావు, కేదారి రమేష్, పెమ్మా చిన చెన్నయ్య, గుడారి గంగారావు, మొద్రిబోయిన రామయ్య, తమటం వీరయ్య మరియు గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది గుంటక కోటయ్య, మల్లెల వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరరావు కి నివాళులు

## అర్పించిన గుంటూరుమాజీ మేయర్ కన్నా నాగరాజు



**సత్తెనపల్లి అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**
సత్తెనపల్లి లో కాకతీయ కళ్యాణ మండపంలో నోముల వెంకటేశ్వరరావు దశదిన కార్యక్రమానికి హాజరయ్యి. వారి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన గుంటూరు నగర మాజీ మేయర్ సత్తెనపల్లి నియోజకవర్గ యువ నాయకులు. కన్నా నాగరాజు ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర ,జిల్లా నియోజకవర్గ మండల ,గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోలార్ ఎగ్జిబిషన్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**
నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు శనివారం నాడు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ ఎగ్జిబిషన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ ు పర్యావరణ హితమైన విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం సమయానుకూలమైన చర్య అని, సూర్యశక్తి ఆధారిత పరికరాలు భవిష్యత్తు తరాలకు శుభ్రమైన శక్తిని అందించడమే కాకుండా కుటుంబాల ఖర్చులను కూడా గణనీయంగా తగ్గిస్తాయని పేర్కొన్నారు.




ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న పునర్వినియోగ విద్యుత్ ప్రాజెక్టులు, సోలార్ ప్యానెల్ సబ్సిడీలు వంటి పథకాల ద్వారా ప్రజలు ఎక్కువగా లబ్ధి పొందాలని ఆమె సూచించారు. సోలార్ ప్యానెల్స్, హెూమ్ ఇన్వర్టర్స్, ఎనర్జీ సేవింగ్ లైట్స్, స్మార్ట్ మీటర్స్ వంటి పరికరాల ప్రదర్శనను ఆమె పరిశీలించి విద్యుత్ శాఖ అధికారుల కృషిని అభినందించారు.నందిగామ పట్టణ ప్రజలు ఇలాంటి కార్యక్రమాలకు స్పందించి పర్యావరణ సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు ,సిటీఓ, అధికారులు, వ్యాపారవేత్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో మొక్క నాటిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**
నందిగామ పట్టణం పాత బైపాస్ రోడ్ నంది విగ్రహం వద్ద శనివారం నాడు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వయంగా మొక్కను నాటుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం మన అందరి బాధ్యత. పచ్చదనం పెంచడం, పర్యావరణాన్ని కాపాడటం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని అందించగలుగుతాం" అని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు.నంది విగ్రహం ప్రాంగణంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె స్థానిక ప్రజానీకంతో మాట్లాడి, ప్రతి ఇంటి ఎదుట మొక్కలు నాటి వాటిని సంరక్షించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్, కూటమినేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రవాణా వాహనాల ఎగ్జిబిషన్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య

**నందిగామ అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**
నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు శనివారం నాడు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రవాణా వాహనాల ఎగ్జిబిషన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు ప్రజలకు రవాణా భద్రతపై అవగాహన కల్పించడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలు, తక్కువ ఇంధన వినియోగ వాహనాలు భవిష్యత్తుకు శుభసూచకమని, పర్యావరణ పరిరక్షణకు ఇవి మేలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపుదలతో పాటు శుభ్రమైన రవాణా వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన ట్రాక్టర్లు,ట్రాఫిక్ భద్రత పరికరాలు, నూతన సాంకేతిక వాహనాలను ఆమె పరిశీలించి రవాణా శాఖ అధికారుల కృషిని ప్రశంసించారు. ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి, ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు,సిటీఓ, కూటమి నేతలు



మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఇంజెక్షన్ ఖరీదు రూ.16 కోట్లు..

- అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి
- 18 నెలల జ్యాయన్ కు ఎస్ఎంఏ సమస్య
- మంగళగిరి సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ 4 లక్ష రూపాయలు అందజేత..
- ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి






**మంగళగిరి అక్టోబర్ 18 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం జరిగిన కార్యక్రమంలో నాలుగు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి మూడున్నర లక్షల రూపాయలు వసూలు చేయగా, స్కూల్ యాజమాన్యం 50 వేల రూపాయలు కలిపి నాలుగు లక్షల రూపాయల చెక్కును షేక్ యాసిన్ కు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కెవి ఫ్రాన్సిస్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయురాలు దసరా సెలవులు సందర్భంగా విరాళాలు వసూలు చేసి నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూపల్నాడు జిల్లా నరసరావుపేట పనసతోటకు చెందిన షేక్ యాసిన్ షేక్ సిరిల్ దంపతుల కుమారుడు సుహమ్మద్ జ్యాయన్ ఎస్ఎంఏ (స్పైనల్ మసిలేటర్ ఆట్రోఫీ) సమస్యతో బాధపడుతున్నాడు. పదివేల మందిలో ఒక్క దికి వచ్చే ఎస్ఎంఏ వ్యాధితో ఆరు నెలల చిన్నారి అస్వస్థతకు గురయ్యాడు. హైదరాబాద్లో ఉద్యోగం చేసుకుంటున్న షేక్ యాసిన్ కుమారున్ని తొలుత బిందు స్కూరో కిర్లో చూపించాడు. ఇది సాధారణ సమస్య కాదని గుర్తించిన వైద్యులు జెనిటిక్ పరీక్షకు పంపించగా అందులో పాజిటివ్ వచ్చింది. సెకండ్ ఒపీనియన్ కోసం సికిం ద్రాబాద్ రెయిన్బో ఆస్పత్రికి వెళ్లగా అక్కడ కూడా పాజిటివ్ వచ్చిందని యాసిన్ తెలి పారు. ఈ వ్యాధి చికిత్సకు అవసరమైన ఇంజెక్షన్ అమెరికా నుంచి తెప్పించాలని దాని ఖరీదు రూ.16 కోట్లని వైద్యులు చెప్పారని యాసిన్ వాపోయారు. ప్రభుత్వం తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. మానవ త్వంతో స్పందించి దాతలు 9177834384 చిన్నారి జ్యాయన్ షేక్ యాసిన్, స్పందించి తమ కుమారుడ్ని కాపాడాలని సిరిల్ దంపతులు నంబరుకు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షబానా ఫ్రాన్సిస్,వైస్ ప్రిన్సిపాల్ రజియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# వాయు కాలుష్యం పై అవగాహన ర్యాలీ





**తెనాలి అక్టోబర్18(లక్ష్యంన్యూస్)**
కూటమి ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం చేపడుతున్న స్వచ్ఛ్ ఆంధ్ర. స్వర్ణాంధ్ర కార్యక్రమం నేపథ్యంలో వాయు కాలుష్యం పై పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో అధికారులు విద్యార్థులు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాయు కాలుష్యం వల్ల ఎలాంటి అనర్ధాలు జరుగుతాయన్న విషయాలపై ప్లకార్డులు చేతబట్టి విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని చేపడుతున్న ప్రభుత్వం ఈ శనివారం వాయు కాలుష్యంపై ప్రజల్లో చైతన్య నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు.కమిషనర్ అప్పలనాయుడు నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికి చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుండి సాగిన ర్యాలీ మెయిన్ రోడ్ గాంధీ చౌక్ మీదుగా బోస్ రోడ్డు, చిట్టి ఆంజనేయ స్వామి గుడి సెంటర్ కు చేరుకొని అక్కడ వాయి కాలుష్యం నివారణకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత అలాగే వాయు కాలుష్య నియంత్రణ వంటి వాటిపై ప్రజల్లో అవగాహన పెంచుకొని కాలుష్య రహిత సమాజంకు తోడ్పడాలని అన్నారు. కమిషనర్ అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ శనివారం డీజిల్ పెట్రోల్ వినియోగం వల్ల పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించే దిశగా ప్రజలు డీజిల్ పెట్రోల్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. అలాగే విద్యుత్తు వాడకాన్ని తగ్గించి సోలార్ విద్యుత్తు ఉపయోగించుకునే దానిపై దృష్టి పెట్టాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ ఏసుబాబు, రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం అసిస్టెంట్ గవర్నర్ వెంకట పూర్ణచంద్, మున్సిపల్ కు చెందిన వివిధ శాఖల అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి

## వైద్య సేవలు విస్తృతం చేయాలి

**గుంటూరు, అక్టోబరు 18 లక్ష్యం ప్రతినిధి**
జిల్లాలో వైద్య సేవలు విస్తృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఔట్ పేషెంట్ (ఓ.పి) సేవలు మెరుగుపడాలని అన్నారు. ఓ.పి సేవలు మెరుగు పరచడంతో పాటు ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్షించారు. కొల్లిపర సి.హెచ్.సీలో ఒక్క ప్రసవం కూడా కాకపోవడం, పొన్నూరులో 10, ప్రత్తిపాడులో ఒక ప్రసవం మాత్రమే జరగడం పట్ల ప్రశ్నించారు. పొన్నూరులో 80 శాతం ఓ.పి ఉండటం, మిగిలిన ఆసుపత్రుల్లో 50 శాతం వరకు ఉండటం, జిల్లా ఆసుపత్రిలో సైతం 58 శాతం మాత్రమే ఉండటాన్ని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. అవసరమైతే వైద్యుల సర్దుబాటు చేయాలని తద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. పేద ప్రజలు ఎక్కువగా సేవలు పొందుటకు ఏర్పాటు చేసిన వైద్య కేంద్రాల్లో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వైద్య సేవలు అందించడం అవశ్యం అన్నారు. ప్రభుత్వం వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్న సంగతిని గుర్తించాలని చెప్పారు. ఆసుపత్రుల్లో శస్త్ర చికిత్సలు కూడా జరగాలని అన్నారు. రాష్ట్రీయ బాల స్వస్థ్యా కార్యక్రమం క్రింద వివిధ కారణాల వలన వయస్సుకు తగిన ఎదుగుదల, బరువు లేని చిన్నారులను గుర్తించి విశ్లేషణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎంత మంది చిన్నారులకు చికిత్స చేయించారని ప్రశ్నించారు. దీపావళి అనంతరం విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డెంగ్యూ వంటి వ్యాధుల ప్రభావం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందుగానే అన్ని నివారణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భం దాల్చిన వెంటనే నమోదు కావాలని, ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు



నిర్వహించాలని ఆదేశించారు. ఆశా స్థాయి నుంచి ప్రతి రోజు పర్యవేక్షణ జరగాలన్నారు. నివారించ దగ్గ మాతృ మరణాలు జరిగితే ఆశా, ఏ.ఎన్.ఎంతో సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణీల్లో రక్త హీనత లేకుండా చూడాలని, పౌష్టిక ఆహారం పక్కాగా అందాలని కలెక్టర్ అన్స రియాఅన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి





**కొల్లిపర అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**

అత్తలూరి వారి పాలెం : ఇకపై పార్టీ కార్యకర్తలకు తప్పకుండా మేలు జరుగుతుందని పార్టీ గ్రామ, వార్డు కమిటీల నియామకంలో భాగంగా మండల పరిధిలోని అత్తలూరి వారి పాలెం గ్రామంలో నిన్న రాత్రి ముఖ్య నేతలు సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిటీలను వేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కళ్ళ వెంకటప్ప రెడ్డి మాట్లాడుతూ గతంలోలా కాకుండా పార్టీ తప్పకుండా ప్రతి కార్యకర్తను గుర్తించే పనిలో ఉందన్నారు. ప్రతి గ్రామంలో కమిటీల ఏర్పాటు పూర్తయిన తర్వాత ఐడి కార్డులు ఇస్తారని ప్రతి కార్యకర్త వివరాలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాష్ బోర్డులో ఉంటాయన్నారు. వైఎస్సార్సీపి గత 5 ఏళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి సంక్షేమం, అభివృద్ధి అందించటం జరిగిందన్నారు. మండల, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలను పటిష్టంగా నియమించి వారి ద్వారా గ్రామాల్లో సంక్షేమం అందించి పార్టీ బలోపేతం చేయటం జరుగుతుందన్నారు. మళ్లీ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఇప్పుడు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలకే పరిపాలనలో నిర్ణయాధికారం ఉంటుందన్నారు. అన్ని గ్రామలలో పార్టీ సీనియర్ నాయకులు వారి గ్రామాల్లో సమర్ధులతో కూడిన కమిటీలను నియమించుకోవాలని సూచించారు. కమిటీలు పూర్తయిన తర్వాత కమిటీ సభ్యులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టాలన్నారు. కమిటీ పరిశీలకులుగా ఆళ్ల శివ నాగిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్ళం వెంకటప్ప రెడ్డి, అబ్బర్వర్లు, ఆళ్ల నాగిరెడ్డి మరియు అవుతూ నగేష్ రెడ్డి, అవుతూ పోతు రెడ్డి, వంగ సుధాకర్ రెడ్డి అవుతూ శేఖర్ రెడ్డి, అత్తలూరి రమేష్, గ్రామ సర్పంచ్ గుంటుపల్లి జమున పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మీ సంతకమే.. మీ పిల్లల భవిష్యత్తుకు బాట మాజీ ఎమ్మెల్యే శివకుమార్





**కొల్లిపర అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**

**- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు కోటి సంతకాల సేకరణ**

**- మున్నంగి రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివకుమార్**

మున్నంగి : మీ సంతకమే మీ పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని వైఎస్సార్సీపీ పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని మున్నంగి గ్రామంలోని అరిగ అశోక్ రెడ్డి నివాసంలో నిన్న రాత్రి జరిగిన రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలల్ని ఏర్పాటు చేశారన్నారు. కొన్ని కళాశాలలు నడుస్తున్నాయని, మరి కొన్ని కళాశాలలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. మెడికల్ కళాశాలల్ని ప్రైవేటు పరంచేసేందుకు సిఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ప్రైవేట్ వ్యక్తులకు అమ్మేయడం ద్వారా లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొంది పేద, మధ్యతరగతి ప్రజల విద్యార్థులకు వైద్య విద్యను అందరి ద్రాక్షగా మార్చివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కళాశాలలను రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదవాడి పిల్లలు డాక్టర్లు అవుతారని విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో విద్య, వైద్యాన్ని భ్రష్టు పట్టించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, ఇప్పటికే ఆరోగ్యశ్రీ బిల్లులు పెండింగ్లో పెట్టిన కారణంగా ఆరోగ్యశ్రీ మూత పడిపోయి ప్రజలు ఉచిత వైద్యం కోసం చేతులు చచాలిసిన దుస్థితి ఏపీలో నెలకొందని విమర్శించారు. కళాశాలల



ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని విజయవంతం చేసి కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కళ్లం వెంకటప్పరెడ్డి, అరి కోటిరెడ్డి, అరిగ అశోక్ రెడ్డి, ఆళ్ల శివ నాగిరెడ్డి, సుజాత, వేమూరి దీనమ్మ, కిషోర్ బాబు, భీమవరపు సంజీవరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని ప్రారంభించిన

## విద్యుత్ శాఖ జిల్లా అధికారి డాక్టర్ ప్రత్తిపాటి విజయకుమార్

**నరసరావుపేట అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా కేంద్రంలో విద్యుత్ శాఖ జిల్లా అధికారి డాక్టర్ ప్రత్తిపాటి విజయ్ కుమార్ సారద్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ మరియు సోలార్ విద్యుత్తు అవగాహన ర్యాలీని స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణ లో పచ్చ జెండా ఊపి ప్రారంభించి పాల్గొన్నారు. ఈ యొక్క ర్యాలీ పట్టణ పురవీధులలో శివుడు బొమ్మ సెంటర్ మీదుగా ప్రధాన రహదారి లో ఉన్నఅంబేద్కర్ సెంటర్ వరకు అక్కడ నుండి పాండురంగ స్వామి దేవాలయం మీదుగా కోట సెంటర్ నుండి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు విద్యుత్ శాఖ సిబ్బందితో ప్లకార్డ్స్ పట్టుకొని అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగింది. దారి పొడవునా కరపత్రాలు కూడా పంచడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ అధికారి మాట్లాడుతూ భారత ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్టి వల్ల విద్యుత్ గృహ ఉపకరణాలు రేట్లు తగ్గినాయని అదేవిధంగా సోలార్ విద్యుత్తు పెట్టుకుంటానికి ముందుకు వచ్చే వారికి జీఎస్టీ రేటు తగ్గడం వలన వారికి లాభం కలుగుతుందని పేర్కొన్నారు ఈ



కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబోట్లు మాట్లాడుతూ విద్యుత్ రంగ సంస్థలో గృహ వినియోగదారులకు అదనపులోడు ఉంటే 50 శాతం రాయితీ ద్వారా లోడు క్రమబద్ధీకరణ పథకం ఉన్నదని దీనిని ప్రతి ఒక్క గృహ వినియోదారుడు వినియోగించుకోవాలని కోరారు ఈ అవగాహన ర్యాలీలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రసాద్ అసిస్టెంట్ ఇంజనీర్లు రఫీ సురేంద్ర బాబు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు సాంబశివరావు,మౌళి, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రభుత్వ రాయితీలు... ప్రోత్సాహకాలతో నేతన్నలు ఆర్థికంగా వృద్ధి చెందాలి

## మాజీ మంత్రి ప్రత్తిపాటి.



**ఉత్తమ పనితీరు.. నైపుణ్యంతో నేత కార్మికులు.. చిలకలూరిపేట చేనేతకు రాష్ట్రస్థాయి గుర్తింపు తీసుకురావాలి.**



**చిలకలూరిపేట అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను నేతపనివారు సద్వినియోగం చేసుకోవాలని, కేంద్ర..రాష్ట్ర ప్రభుత్వాలు నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సదాశయంతో ప్రోత్సాహకాలు అందిస్తున్నాయనే వాస్తవాన్ని చేనేత కార్మికులు గ్రహించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో చేనేత కార్మికులకు ప్రభుత్వ రాయితీ చెక్కుల్ని అందించారు. నేత పనిలో ప్రభుత్వ సాయంతో శిక్షణ పొంది, చేనేత ఉత్పత్తులు తయారుచేస్తున్న 37 మందికి ఒక్కొక్కరికీ రూ.60వేల విలువైన చెక్కుల్నికూటమినాయకులతో కలిసి కార్మికులకు అందచేసిన ప్రత్తిపాటి..అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడారు.ప్రభుత్వ ప్రోత్సాహకాలతో సొంతగా యూనిట్లు ఏర్పాటుచేసి, నేత పనిలో రాణించాలని, తమ నైపుణ్యంతో రాష్ట్రం గర్వించేస్థాయిలో చిలకలూరిపేట చేనేతకు గుర్తింపు తీసుకురావాలని ప్రత్తిపాటి కార్మికులకు సూచించారు. ప్రభుత్వ రాయితీలు దుర్వినియోగం చేస్తే దాని ప్రభావం అందరిపై పడుతుందనే నిజాన్ని నేతకార్మికులు గ్రహించాలన్నారు. నేతపనిలో సాంకేతిక పరిజ్ఞానం మేళవించాలని, అప్పుడే పని సులభమై.. ఉత్పత్తి అధికమవుతుందన్నారు. ఉత్తమ పనితీరుతో మంచి ఫలితాలు సాధిస్తే.. బ్యాంకులు కూడా నేత కార్మికులకు విరివిగా రుణాలిస్తాయని, అప్పుడు ప్రభుత్వాల సాయం లేకుండానే వారు రాణించవచ్చని ప్రత్తిపాటి తెలిపారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, ఇనగంటి జగదీష్ , బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, రంజిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, సామమూర్తి, అధికారులు ఎడి సాయి ప్రసాద్, డివో ఉమ మహేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా ఉపకార వేతనాలు

## పంపిణీ చేసిన రెడ్డిజన అభ్యుదయ మండలి



**గుంటూరు అక్టోబర్ 18 లక్ష్యం ప్రతినిధి**

నగరంపాలెం లోని రెడ్డి బాలుర హాస్టల్లో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. రెడ్డి హాస్టల్ వ్యవస్థాపకులు ఉడుముల నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా మెరిట్ స్కాలర్షిప్ లను పంపిణీ చేశారు. 100 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున కోటి రూపాయలను స్కాలర్ షిప్ లు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పోలూరి వెంకటరెడ్డి, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు సూరసాని వెంకటరెడ్డి, హాస్టల్ నిర్వాహకులు సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దాతలు అందించే స్కాలర్షిప్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా రెడ్డి హాస్టల్ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

**పెదకాకాని, అక్టోబర్18. లక్ష్యం న్యూస్:**



పెదకాకాని గ్రామ నాయి బ్రాహ్మణ సేవా సంఘం, శ్రీ గంగ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి దేవస్థాన కళ్యాణకట్ట సభ్యులు ఆధ్వర్యంలో శనివారం ఉదయం ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ కొర్నేపాటి హరిబాబు, ముక్కెర రాజు, మునుగోటి రాజారావు, బన్నా రావూరి సాంబయ్య, మున్నంగి పాములు, హాజరైనారు. ఈ సందర్భంగా డాక్టర్ హరిబాబు మాట్లాడుతూ ద్వాపర యుగంలో మునులకి, ఋషులకి, వైద్యునిగా ధన్వంతరి సేవలు చేశారు అని ఆ కాలంలోనే మన నిత్యవసర వస్తువులో భాగమైన పసుపుని ఒక రోగ నిరోధక శక్తిగా ఆయన కనుగొనడం జరిగింది అని తెలిపారు. పూర్వకాలంలో నాయి బ్రాహ్మణస్ అందరూ ఆయుర్వేదం సేవలు నిర్వహించేవారు అని అన్నారు. అనంతరం సంఘ పెద్దలైన ముఖ్య అతిథులని శాలువాల తో పుష్పగుచ్చాలతో సత్కరించటం జరిగినది. ఈ కార్యక్రమములో జిల్లా సాధికార కమిటీ తెలుగుదేశం పార్టీ పొన్నూరు నియోజకవర్గం కన్వీనర్ కొమ్మూరి మల్లికార్జున రావు,గుంటూరు జిల్లా నాదస్వర కమిటీ కన్వీనర్ మున్నంగి బాజీరావు, బత్తుల రాంబాబు (ల్యాబ్ టెక్నీషియన్) మున్నంగి పాములు,మున్నంగి శివ (నాదస్వర కమిటీ ), మాజీ సొసైటీ అధ్యక్షులు కాకాని సుబ్బారావు, పెదకాకాని నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు కాకాని చిన్ని,కాకాని సదాశివరావు,జిడుగు రాజశేఖర్,కొమ్మూరు వెంకట్రావు,ఉండవల్లి శంకర్రావు,కొండూరి వెంకట్రావు, కాకాని వెంకటేశ్వరరావు, నాగరాజు,భ వన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ కూటమి ప్రభుత్వం



**గుంటూరు అక్టోబర్ 18 లక్ష్యం ప్రతినిధి**

అభివృద్ధికి కేరాఫ్ కూటమి ప్రభుత్వమని, ఏడాది కాలంలోనే నిరూపించామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.2.32 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలోని నార్త్ ప్యారిస్ చర్చి నుంచి ఎన్టీఆర్ ఐలాండ్ వరకు 99 లక్షలతో డ్రెయిన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పొన్నూరు రోడ్డుకు ఇరువైపులా రూ.1.33 కోట్లతో బీటీ రోడ్ల నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఆయా పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. చేపట్టిన పనులు నాణ్యతాప్రమాణాలతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని సూచించారు. పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కూటమి ప్రభుత్వ పాలన నవచరిత్రకు నాంది అని పేర్కొన్నారు. గుంటూరు నగరంలో గత ఐదేళ్ల కాలంలో ఎటుచూసినా అభివృద్ధిపై నిర్లక్ష్యమే కనిపించిందని, కనీసం మురుగు రోడ్లు కూడా నిర్మించలేని దౌర్భాగ్యపాలన సాగించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించామని తెలిపారు. రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా, ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ షాజీలా, కార్పొరేటర్లు చీష్టి, మీరవలి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తిరువలూరి పద్మావతి, కొనకళ్ళ సత్యం, షౌకత్, అబ్దుల్ కొద్దూస్, మన్యం శీను, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, ఎస్ ఎస్ పి జాదా, మారం కిషోర్, కోటేశ్వరరావు, ఫారూఖ్, సుభాని, మాజీ కార్పొరేటర్ బాషి, హిదాయత్తుల, బాబ్జి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి

## ప్రజ్ఞానంద సరస్వతి జన్మదినోత్సవ వేడుకలు




**తెనాలి అక్టోబర్18(లక్ష్యంన్యూస్)**

పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి(బాల స్వామీ) జన్మదినోత్సవ వేడుకలను శ్రీ వెంకటేశ్వర యోగ సేవ కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెనాలి పట్టణంలోని అనాధ ఆశ్రమాల్లోనూ దేవస్థానాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. పండ్ల పంపిణీ అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పట్టణంలోని ప్రముఖ దేవాలయాల్లోనూ అలాగే కుంచవరంలో ఉన్న వారాహి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆ దేవాలయాల్లో కూడా అన్నప్రసాద కార్యక్రమాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహాత్మా సేవా శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ ప్రజ్ఞానంద సరస్వతీ బాల స్వామీజీ దివ్యత్వంతో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి గా ఉన్నారని దీంతో తెనాలి ఖ్యాతి మరింతగా వికసించిందన్నారు. శ్రీ వెంకటేశ్వర యోగా సేవ కేంద్రం కన్వీనర్ ముద్దా భక్తుని రమణయ్య మాట్లాడుతూ పెనుగొండ పీఠాధిపతి అయిన తర్వాత ప్రజ్ఞానంద సరస్వతి బాల స్వామీజీ లోకకళ్యాణార్థం అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# నందిగామ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల

## నందు (బాలికల) అవగాహనసదస్సు




నందు మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థుల యొక్క మేధస్సును పెంపొందించుటకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.వందన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత అత్యున్నత రాష్ట్రపతి పదవి అలంకరించినటువంటి ద్రౌపతి ముర్మ్ కూడా గిరిజన స్థాయి నుండి భారతదేశం గర్వింప దగిన అత్యున్నతమైన స్థాయిలో ఉన్నారు. మీరు కూడా అటువంటివారిని ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించి మంచి ఉన్నతమైన ఆశయాలు సాధించి ఉజ్వలమైన భవిష్యత్తుకు పునాదులు కావాలని, మన తల్లిదండ్రుల యొక్క ఈ స్కూలు ఉపాధ్యాయుల యొక్క నమ్మకాన్ని ఆశలను నెరవేర్చాలని విద్యార్థులను కోరినారు. అనంతరం హాస్టల్ యొక్క పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయవాదులు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని మంచి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన స్థాయికి చేరాలని కోరారు.

# జరుగుల ఆంజనేయులు పార్థివదేహానికి

## నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**నాదెండ్ల అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

మండలం లోని కనపర్రు గ్రామ వాస్తవ్యులు గతంలో నాదెండ్ల మండల ఈనాడు రిపోర్టర్ గా పనిచేసిన జరుగుల శ్రీనివాసరావు తండ్రి ఆంజనేయులు స్వర్గస్తులైనారు ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలిసభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండేపూడి శ్రీనివాసరావు, రావూరి నాగేశ్వరరావు, వజ్జా సింగయ్య, నాతాని రాఘవయ్య, చిరుమామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లవరపు సౌరి రాజు, వెంకటేశ్వర్లు, పూదోట రాజు, షేక్ సుభాని, మల్లవరపు ప్రతాప్ తదితరులున్నారు.

# కాలుష్యం లేని దీపావళి... ఆనందమైన దీపావళి



**గుంటూరు, అక్టోబరు 18 లక్ష్యం ప్రతినిధి:**

కాలుష్యం లేని దీపావళి ఆనందమైన దీపావళి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి దీపావళిపై రూపొందించిన పోస్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శనివారం విడుదల చేశారు. దీపాలను వెలిగించడం మన సంస్కృతిలో భాగమని కాలుష్యానికి కారణమయ్యే టపాసుల జోలికి వెళ్ళవద్దని పిలుపునిచ్చారు. ఈ నెల 20వ తేదీన దీపావళి పండగ సందర్భంగా ప్రజలు హరిత టపాసులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వహక ఇంజనీర్ ఎం.డి. నజీనా బేగం, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.విజయ లక్ష్మి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక డ్రైవ్.





**చిలకలూరిపేట అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

రూరల్ మండలపరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కే.జీ.బీ.వీ) పోతవరం నందు శనివారం నాడు విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జి.సి.డి.ఓ రేవతి, మానసిక ఆరోగ్య నిపుణుడు ఫినెంద్ర కుమార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ ప్రత్యేక డ్రైవ్లో విద్యార్థులతో మాట్లాడిన జి.సి.డి.ఓ రేవతి బాలికల మానసిక ఆరోగ్యం ప్రాధాన్యతను వివరించి,మానసిక సమస్యల వల్ల కలిగే ప్రభావాలు,వాటిని ఎలా ఎదుర్కోవాలో వివరించారు.రాబోయే పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ధైర్యంగా,దృష్టి కేంద్రీకరించి, సమయపాలనతో సిద్ధం కావాలని సూచించారు.మానసిక కౌన్సిలర్ ఫినెంద్ర కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులను జయించి మానసికంగా ధృడంగా ఎదగాలని సూచించారు. వ్యక్తిగతంగా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కే.జీ.బీ.వీ. ప్రిన్సిపల్ అర్టిఫున్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్యం దినపత్రిక ఆవిష్కరించిన

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోలక్ష్యం దినపత్రికను అవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నిజమైన వార్తలను మాత్రమే వ్రాయాలని ఎవరో చెప్పిన ఫేక్ వార్తలు రాయకూడదని ప్రజా సమస్యలపైనే మీ దృష్టి కేంద్రీకరించాలని అన్నారుప్రజలకు ప్రభుత్వానికి వారధిలా గా ఉండాలని ఎక్కడ ఎటువంటి ప్రజా సమస్యలు ఉన్నా కూడా ప్రభుత్వం దృష్టికి, అధికారులదృష్టికి తీసువచ్చిపరిష్కరించే విధంగా ఈ పత్రిక దినదిన అభివృద్ధి చెందాలని మనసారా కోరుకుంటున్నానని ఈ సందర్భంగా తెలియపరిచారు.ఈ కార్యక్రమం రిపోర్టర్ షాబాన్ పాషా,తేజ,రాజు ఆధ్వర్యంలో జరిగింది

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలో

# మెగా డీఎస్సీ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం

**నరసరావుపేట అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)::**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, విశిష్ట అతిథులుగా జిల్లా రెవిన్యూ అధికారి ఏకా మురళి, జిల్లా విద్యాధికారిని చంద్రకళ, నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి మధులత, హాజరైనారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎంఆర్ శేషగిరి రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ కృతిక శుక్లా ఐఏఎస్, ఆదేశాల మేరకు 2025 మెగా డీఎస్సీ పల్నాడు జిల్లాలో ఉపాధ్యాయులుగా ఎంపికైనటువంటి అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, దేశ భవిష్యత్తును, దేశ ఆకృతిని మార్చగల శక్తి ఉన్నవారు ఎవరైనా ఉన్నారు అంటే అది కేవలం ఉపాధ్యాయులు మాత్రమేనని ఉపాధ్యాయులు అంటే కేవలం విద్యార్థులకు నూరు మార్కుల కోసం కాకుండా నూరేళ్ల జీవితం కోసం ఎలా తయారు చేయాలో విద్యాబోధన చేయాలని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని తెలియజేస్తూ కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. నరసరావుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి మధులత మాట్లాడుతూ గురుసాక్షాత్ పరబ్రహ్మ అంటారు మనం పుట్టినప్పుడు బ్రహ్మ ఏ రాత రాస్తాడో మనకు తెలియదు కానీ మన భవిష్యత్తును మార్చుకునే శక్తిని గురువు మాత్రమే ప్రసాదిస్తాడని అందుకే గురు సాక్షాత్ పరబ్రహ్మ అంటామని తల్లిదండ్రుల తర్వాత కూడా అంత గొప్ప ఉన్నత స్థానాన్ని మనం సమాజం గురువులకు ఇచ్చింది కాబట్టి కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆ స్థానాన్ని నిలబెట్టుకోవాలని తెలియజేశారు. జిల్లా విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ నూతనంగా ఎంపికై ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోతున్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ మీరు ఏ విధంగా అయితే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగారు అదేవిధంగా మీ యొక్క విద్యార్థిని విద్యార్థులను కూడా ఎంతో ఉన్నత స్థానాల్లో నిలిపేలాగా విద్యాబోధన చేయాలని తెలియజేశారు, జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళి మాట్లాడుతూ మీరు ఎంచుకున్న వృత్తి నోబెల్ ప్రొఫెషన్ ఎందుకంటే ఎంతో ఉన్నతమైన స్థానాల్లో ఉన్న వారందరూ గురువులు నుండి విద్యను అభ్యసించిన









వారే తల్లితండ్రులు జన్మనిస్తే వాళ్ళ భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులని తెలియజేస్తూ నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు, ముఖ్యఅతిథి నరసరావుపేట శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ ద్వారా పల్నాడు జిల్లా నుండి దాదాపు 56 మంది మెరిట్ ర్యాంక్ ద్వారా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ప్రభుత్వపరంగా మరియు రెడ్ క్రాస్ పరంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి విషయం అని తెలియజేస్తూ , ఉపాధ్యాయులు విద్యార్థులను మార్కుల కోసమే కాకుండా మంచి విలువలను, సమాజసేవలను విద్యార్థులకు నేర్పాలని విద్యార్థి విద్యార్థులను ఒక కలెక్టర్ గాను, పొలిటిషన్ గాను,మంచి పౌరుడిగాను, మంచి నాయకుడిగాను ఎంతో ఉన్నతమైన వ్యక్తిగా తీర్చిదిద్దే శక్తి సామర్థ్యం ఉపాధ్యాయులకు ఉన్నదని అందువలన ఉపాధ్యాయ వృత్తి చాలా ఉన్నతమైనదని అటువంటి ఉపాధ్యాయ వృత్తిని చేపట్టబోతున్న అందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ ఎం ఆర్ శేషగిరి రావు, వైస్ చైర్మన్ కే.యం. యన్. వి. శ్రీనివాస గుప్తా, కోశాధికారి నంద్యాల రాంప్రసాద్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ సభ్యులు బత్తుల మురళి, విన్సెంట్ పాల్, డాక్టర్ సృజనా, భుజంగరావు, రెడ్ క్రాస్ సిబ్బంది, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్







**-నరసరావుపేటలో అవగాహనా ర్యాలీ టౌన్ హాల్లో స్టాల్స్ ఏర్పాటు**

**-సూపర్ జీఎస్టీ ప్రయోజనాలను వివరించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్):**

ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం నరసరావుపేట పట్టణంలోని టౌన్ హాల్ వద్ద ద్విచక్ర వాహనాల స్టాల్స్ ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ, ట్రాఫిక్ పోలీస్ విభాగం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనాల యజమానులతో భారీ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ర్యాలీని ప్రారంభించారు. టౌన్ హాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన రహదారుల గుండా సాగి, జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలపై అవగాహన కల్పించే స్లోగన్లు, ప్లకార్డులతో జనాలను ఆకట్టుకుంది. విద్యార్థుల ర్యాలీలో స్కూల్, కాలేజీ విద్యార్థులు పాల్గొని, జీఎస్టీ 2.0 ద్వారా వచ్చే ఆదాయాల గురించి చర్చించారు. ఆటోలు, ద్విచక్ర వాహనాల ర్యాలీలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సాగాయి. స్టాల్స్‌లో ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులపై జీఎస్టీ తగ్గుదలతో వచ్చే ప్రయోజనాలను వివరించే ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రజలు స్టాల్స్‌ను సందర్శించి, జీఎస్టీ సంస్కరణల గురించి





అధికారుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో జీఎస్టీ 2.0 పట్ల అవగాహన పెంచడమే లక్ష్యమని ఆర్గనైజర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీఏ ఆధ్వర్యంలో డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సహకారంతో "జీఎస్టీ 2.0 సంస్కరణలు దేశంలోని సామాన్యుడికి భారీ ఉపశమనం కలిగిస్తున్నాయి. సెప్టెంబర్ 22, 2025 నుంచి అమల్లోకి వచ్చిన ఈ సంస్కరణలతో జీఎస్టీ స్లాబ్‌లు 5% మరియు 18%కు సరళీకరించబడ్డాయి. గతంలో 12% మరియు 28% స్లాబ్‌లు తొలగించడంతో వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టాయి. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఈ సంస్కరణల ద్వారా సంవత్సరానికి రూ. 8,000 కోట్లు ప్రజలు ఆదా చేసుకోనున్నారు" అని అన్నారు."ద్విచక్ర వాహనాలపై (350 సీసీ వరకు) జీఎస్టీ 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 1 లక్షల ధర ఉన్న బైకుపై రూ. 10,000 వరకు ఆదా అవుతుంది. చిన్న కార్లపై కూడా 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 10 లక్షల ధర ఉన్న కారుపై రూ.1,00,000 పైగా లాభం చేకూరుతుంది" అని వివరించారు. "ట్రాక్టర్లు మరియు వాటి భాగాలపై జీఎస్టీ తగ్గుదలతో రైతులకు భారీ ప్రయోజనం. గతంలో 12–28% మధ్య ఉన్న రేట్లు ఇప్పుడు 18%కు సరళీకరించబడ్డాయి, దీంతో రూ. 2 లక్షల ట్రాక్టరుపై రూ. 20,000 వరకు ఆదా అవుతుంది. ఎలక్ట్రానిక్ వస్తువులు లాంటి టీవీలు, రిఫ్రిజిరేటర్లపై 28% నుంచి 18%కు తగ్గడంతో, రూ. 50,000 ధర ఉన్న టీవీపై రూ. 5,000 పైగా లాభం వస్తుంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ఈ 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' క్యాంపెయిన్ ద్వారా ప్రజలు ఈ ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి. మన రాష్ట్ర ప్రభుత్వం ఈ అవగాహన కార్యక్రమాలను అన్ని జిల్లాల్లో విస్తరిస్తోంది" అని అరవింద బాబు అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, స్థానిక కూటమి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దీపావళి పండగ సందర్భంగా బాణసంచా విక్రయాలు జరిపే షాపుల వారు తీసుకోవలసిన జాగ్రత్తలు : తహసిల్దార్

**కొల్లిపర అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)**

మండలంలో దీపావళి పండగ సందర్భంగా బాణసంచా విక్రయాలు నిర్వహించినటువంటి షాపు యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మండల తహసిల్దార్ సిద్ధార్థ వివరించారు.

- తాత్కాలిక ఫైర్ క్రాకర్స్ దుకాణాలు ఆస్బెస్టాస్, జింక్, జి.ఐ వంటి నాన్-కాంబస్టిబుల్/ఫైర్ రెసిస్టెంట్ మెటీరియల్స్ తో ఏర్పాటు చేయాలి. షీట్లు మొదలైనవి.
- షాప్ నుండి షాపు దూరం తప్పనిసరిగా కనీసం 3 మీటర్లు (10 అడుగులు) ఉండాలి మరియు దుకాణాలు ఒకదానికొకటి ఎదురుగా ఉండకూడదు.
- కనీసం ఒక ప్రవేశం మరియు ఒక నిష్క్రమణతో అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ వెహికల్ వెళ్లేందుకు వీలుగా వారికి 06 మీటర్ల ఉన్న అప్రోచ్ రోడ్డు ఉండాలి.
- ISi స్పెసిఫికేషన్ల ప్రకారం భద్రతను నిర్ధారించే ఎలక్ట్రికల్ వైరింగ్ ను అందించాలి మరియు ఆమోదించబడిన ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్ ద్వారా ధృవీకరించాలి.
- ప్రతి 5 కిలోల సామర్థ్యం గల 02 DCP అగ్నిమాపక యంత్రాలు, ప్రతి 200 లీటర్ల సామర్థ్యం గల 02 వాటర్ బారెల్స్ తో పాటు 02 ఎండు ఇసుకతో కూడిన ఫైర్ బకెట్లు మరియు 02 ఫైర్ బకెట్లు నీటితో అందించాలి.
- ఆవరణంలో మరియు చుట్టుపక్కల ధూమపానం/నేకేడ్ లైట్లు, ఫైర్ క్రాకర్ల ప్రదర్శన ఖచ్చితంగా నిషేధించబడింది. " నో స్మోకింగ్" బోర్డును ప్రముఖంగా ప్రదర్శించాలి.
- షాప్ లోపల హాలోజన్ ల్యాంప్స్, అలంకార దుస్తులు, పేపర్లు అనుమతించబడవు.
- తాత్కాలిక క్రాకర్స్ షాపులో మరియు చుట్టుపక్కల ఉన్న ఇనుప పనిముట్లు, బ్యాలెన్స్ వెయిట్ మొదలైన సాధనాలను ఉత్పత్తి చేసే స్పార్క్ వాడకం నిషేధించబడుతుంది.
- ఫైర్ క్రాకర్స్ పేల్చడం పక్కన ఉన్న గోడల నుండి కనీసం ఒక మీటర్ గ్యాప్ ఉండేలా అమర్చాలి.
- 18 ఏళ్ల లోపు పిల్లలను షాపులను పనిలో పెట్టుకోరాదు.
- షాపుల ప్రవేశద్వారం వద్ద చేయవలసినవి మరియు



చేయకూడనివి ప్రదర్శించాలి.

- షాపుల వద్ద అత్యవసర టెలిఫోన్ నెంబర్లు అంటే 101, 108 మరియు 100 పెద్ద మరియు ఎరుపు రంగు అక్షరాలతో ప్రదర్శించాలి.

కావున షాపు యజమానులు సహకరించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యములు, ప్రమాదములు జరగకుండా నిబంధనలు పాటించవలసినదిగా కోరడమైనది.

# పట్టణాన్ని హరితమయం చేద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

## మాజీ మంత్రి ప్రత్తిపాటి






- **మొక్కల పెంపకంతో పాటు వాటి సంరక్షణను ప్రజలు బాధ్యతగా భావించాలి.**
- **నా ఇల్లు - నా చెట్టు నినాదంతో స్వచ్ఛ మరియు పచ్చని చిలకలూరిపేట సాధనలో ప్రజలు భాగం కావాలి.**
- **పట్టణంలో పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా చిలకలూరిపేట పట్టణ వ్యాప్తంగా మొక్కల పెంపకం చేపట్టి. భావితరాలకు కాలుష్యరహితమైన మంచి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అధికారులకు సూచించారు. శనివారం ఆయన పట్టణంలో మున్సిపల్, పంచాయతీ విభాగాలు నిర్వహించిన స్వచ్ఛ చిలకలూరిపేట కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డుల్లోని రోడ్లు, డ్రైనేజ్ లను పరిశీలించారు. అనంతరం పండరీపురంలోని బి.ఆర్.ఐ.జీ మున్సిపల్ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రత్తిపాటి, తర్వాత వారితో పిచ్చాపాటీగా మాట్లాడారు. మీరు చదువుకోవడానికి అవసరమైనవి ఎవరు ఇస్తున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించగా.. చంద్రబాబు సార్, లోకేశ్ సార్ అని అరిచిచెప్పిన విద్యార్థులు ఉపాధ్యాయుల పనితీరు.. విద్యాబోధన... మధ్యాహ్నభోజనం.. పాఠశాలలోని మౌలిక వసతులపై వారి నుంచి వివరాలు సేకరించిన ప్రత్తిపాటి.. మీకు యూనిఫామ్.. పుస్తకాలు.. తల్లికి వందనం ఎవరు అందించారని వారిని ప్రశ్నించగా, 'చంద్రబాబు సార్.. లోకేశ్ సార్' అని విద్యార్థులంతా పెద్దగా అరిచి మరీ చెప్పారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంటోందని ఎమ్మెల్యే అడగ్గా.. బాగానే ఉంటోందని, చాలా రుచిగా చేస్తున్నారని, అంతకు ముందు కడుపునిండా ఒక్కసారి కూడా తినలేదని వారు చెప్పారు. లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా ఉన్నంతకాలం పాఠశాలల్లో అన్నిసౌకర్యాలు బాగుంటాయని, మంచి టీచర్లు వస్తారని, మీరందరూ కూడా బాగా చదివి తల్లిదండ్రులకు, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి విద్యార్థులకు సూచించారు.

**ప్రజలు మొక్కలు నాటడంతో పాటు.. వాటి సంరక్షణ కూడా చూడాలి.**

స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర లక్ష్యసాధన దిశగా ముఖ్య మంత్రి ఆశయ సాధనకు అనుగుణంగా అన్నిశాఖల విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రాన్ని చెత్త రహితంగా చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని , తమ ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టిందనే సత్యాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు . ప్రతి వారం ఒక్కో థీమ్ తో స్థానిక మున్సిపల్ యంత్రాంగం స్వచ్ఛ చిలకలూరిపేట నిర్వహిస్తోందని, దానిలో భాగంగా నేడు పట్టణంలోని రోడ్ల వెంబడి, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లముందు విధిగా చెట్లు పెంచాలని, నీడతో పాటు, పూలు.. పండ్ల నిచ్చే మొక్కల పెంపకం వల్ల ప్రజలకు కూడా లబ్ధి కలుగుతుందన్నారు. పట్టణంలోని ఖాళీ ప్రదేశాలు, కాలువగట్లు, శ్మశానాల్లో విరివిగా మొక్కల పెంచాలని ఎమ్మెల్యే అధికారుల్ని ఆదేశించారు. ప్రజలు ఒక్కొక్కరు ఒక్క మొక్క నాటి దాని సంరక్షణ బాధ్యత తామే తీసుకోవాలని, నా ఇల్లు.. నా చెట్టు అనే ఆలోచనతో పట్టణాన్ని హరితమయం చేయాలని ప్రత్తిపాటి సూచించారు.కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, సీఐ రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ఉపాధ్యకులు, తెలుగు మహిళా నాయకులు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బాణసంచా ప్రమాదాలు వాటిల్లితే

# 101 కు డయల్ చేయండి




**గుంటూరు అక్టోబర్ 18 లక్ష్యం ప్రతినిధి**

దీపావళి సందర్భంగా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే 101 నంబర్ కు డయల్ చేయాలని జిల్లా సహాయ అగ్నిమాపకశాఖ అధికారి కృష్ణారెడ్డి సూచించారు. దీపావళి రోజు మతాబులు కాల్చేటప్పుడు అగ్ని ప్రమాదాలు వాటిల్లకుండా తల్లిదండ్రులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటితో బకెట్లను దగ్గర పెంచుకోవాలన్నారు .సగం కాలిన తపస్సులను వాడవద్దని సూచించారు. అలాగే చుట్టుపక్కల ఎక్కడైనా పెద్ద మొత్తంలో టపాసులు నిల్వ చేస్తే, ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుందని ,అటువంటి సమాచారాన్ని తమ 101 నంబర్ కు తెలియజేయాలని కోరారు. శనివారం అయిన హనుమయ నగర్ లోని పలు బానసంచా విక్రయ దుకాణాలను పరిశీలించారు. ఆయా దుకాణాల వద్ద తీసుకున్న జాగ్రత్తలను పర్యవేక్షించారు. అలాగే పలుచోట్ల దుకాణాల ఏర్పాటు ప్రక్రియను పరిశీలించారు. ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విక్రయదారులకు సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో కృష్ణారెడ్డి మాట్లాడారు. అనధికారికంగా దుకాణాల నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దీపావళి రోజున బాణసంచాను జాగ్రత్తగా కాల్చి పండుగను సంతోషంగా జరుపుకోవాలని కృష్ణారెడ్డి సూచించారు.

# ప్రతి ఇంటా స్వదేశీ ఇంటింటా స్వదేశీ పోస్టర్ ను

## ఆవిష్కరించిన బిజెపి నాయకులు



**చిలకలూరిపేట అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాలు మేరకు ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా 'వోకల్ ఫర్ లోకల్' స్వదేశీ తయారీ ప్రోత్సహించటం మనం తయారు చేసిన ఉత్పత్తులనే వినియోగించడం దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు లభిస్తోంది. ఈ ఉద్యమం పండుగ సీజన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులకు విస్తృత మద్దతును అందించింది. ఈ క్రమంలో దీపావళీ పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తున్నారు. మోదీ పిలుపు మేరకు తయారీదారులతో సెల్ఫీలు తీసుకుని రాష్ట్ర ప్రజలు నమో యాప్ లో నమోదు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కోట వెంకట పవన్ కుమార్ గాంధీ, చిలకలూరిపేట ఇంచార్జ్ నెల్లూరి ఈశ్వర్ రంజిత్, కన్వీనర్ సింగిరేసు పోలయ్య, కో కన్వీనర్ రావికింది రామకృష్ణ, నాదెండ్ల మండల ఇంచార్జ్ మల్లెల శివ నాగేశ్వరరావు,కొ కన్వీనర్ వరికూటి నాగేశ్వరరావు, కో కన్వీనర్ సుభాని, ఎడ్లపాడు ఇన్చార్జి బండారు నాగరాజు, చిలకలూరిపేట రూరల్ కన్వీనర్ ఉప్పాల భాస్కరరావు, రాయుడు, వెంకటేశ్వర్లు, పట్టణ మాజీ కార్యదర్శి హనుమాన్ సింగ్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుప్పం కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని వెనిగండ్ల గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన -ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్





**పెదకాకాని, అక్టోబర్18. లక్ష్యం న్యూస్:**

పెదకాకాని మెయిన్ సెంటర్ నుంచి వెనిగండ్ల గ్రామం వెళ్ళు రోడ్డులో వాహనాలు వెళ్లాలన్నా , వర్షం కురుస్తున్నపుడు ,వర్షపు నీరు ఎటు వెళ్లలేక రోడ్డుపై నిలుస్తుందని ఎన్నో దశాబ్దాల కాలంగా ఈ రోడ్డు అభివృద్ధి చెందలేదు అని ఎన్నికల ప్రచారంలో వున్న ధూళిపాళ్ళ నరేంద్ర కి గ్రామస్తులు చెప్పగా ఎన్నికలు అయిన తర్వాత రోడ్ వెంబడి సీసీ కాలువలు కట్టించి, రోడ్ ఏర్పాటు చేస్తాను అని హామీ ఇవ్వటం జరిగింది. అందులోని భాగంగా ఆంధ్రప్రదేశ్ ఆర్ అండ్ బి శాఖ ఆర్ అండ్ బినుండి 3.50 కోట్లు నిధులతో C. C. కాలవలు, C. C. రోడ్డుకు మంజూరు చేయించి శనివారం ఉదయం పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రణం మార్కండేయ బాబు శిలాఫలకంతో శంకుస్థాపన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యేనరేంద్ర కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారములోకి వచ్చిన దగ్గరనుంచి ప్రధానమైన సమస్యలు ఏమవుతున్నాయో వాటి పరిష్కారం కోసం నియంత్ర కృషి చేస్తున్నామని అన్నారు.పెదకాకాని మండలం అమరావతి రాజధానికి అతి తక్కువ దూరంలో ఉన్నదని రాజధాని అభివృద్ధి చెందుతున్న రాజధాని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అందులో భాగంగా ఈ రోడ్డు 3.50 కోట్లు నిధులతో శంకుస్థాపన చేయటం జరిగింది అన్నారు. ఈ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న మరో ప్రధానమైన సమస్య మంచినీటి సమస్య. ఎన్నికల ప్రచార సమయంలో మంచినీరూ చాలాటలేదని గ్రామంలో ఉన్న అన్ని కాలనీ ప్రజలు వివరించగా ఎన్నికల అయిపోయిన తర్వాత గ్రామ ప్రజల త్రాగునీరు దృష్టిలో పెట్టుకొని 4.50 కోట్లు రూపాయిలతో ప్రభుత్వం వారికీ ప్రతిపాదనలు పంపినామని అవి కూడా త్వరలో ఆమోదంపొందుతాయి , ఆ పనులు కూడా ప్రారంభిస్తామన్నారు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 11 చెక్కులను లక్షల 6,49,278 రూపాయల మొత్తాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, గ్రామ అధ్యక్షుడు మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి బోయపాటి రామ్మోహన్, జిల్లా నాయకులు దర్శి భాస్కరరావు, ఆలపాటి సత్యనారాయణ, వార్డు నెంబర్లు, ఎంపీటీసీ నెంబర్లు మండలంలోని కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాటికాపరి హత్య, గొడ్డలి తో నరికిన

## గుర్తు తెలియని వ్యక్తులు



**నరసరావుపేట అక్టోబర్ 18 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట శివారు స్వర్గపురి 2లో శుక్రవారం రాత్రి జరిగిన హత్య పట్టణంలో కలకలం రేపింది. కాటికాపరిగా పనిచేస్తున్న గాడిపర్తి ఎఫ్రాన్(31)ను గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డలితో నరికి చంపారు. క్రిస్టియన్పాలేనికి చెందిన ఎఫ్రాన్ 18 నెలలుగా స్వర్గపురిలో పనిచేస్తున్నాడు. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు.

## జరుగుల ఆంజనేయులు చిత్రపటానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

నాదెండ్ల మండలం కనపర్రు గ్రామానికి చెందిన జరుగుల శ్రీనివాసరావు ( ఈనాడు రిపోర్టర్ ) తండ్రి ఆంజనేయులు మరణించడం జరిగింది, వారి స్వగృహం వద్ద ఉన్న వారి చిత్రపటానికి మాజీ మంత్రి, శాసనసభ్యులుప్రత్తిపాటిపుల్లారావు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యం, గట్టినేని రమేష్, మల్లవరపు జయప్రసాద్, జయరాజ్, అంజిబాబు, ప్రతాప్, కిషోర్, గొట్టిపాటి పుల్లారావు తదితరులు ఉన్నారు.ద



# వికలాంగులకు ఉపకరణాల పంపిణీ






**తాడికొండ అక్టోబర్ 18(లక్ష్యం)**

నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం వికలాంగులకు ఉపకరణాలు,పి 4పథకం కింద పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన తర్వాత అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. అమరావతి, తాడికొండ ప్రధాన రహదారులకు మోక్షం లభించిందని ఆయన అన్నారు.రాజధాని అమరావతి, పోలవరం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.రాజధానిలో ఆహ్లాదకరమైన బ్లూ, గ్రీన్ సిటీ రాబోతుందని అన్నారు.అలాగే వెంకటపాలెం,నీరు కొండలో రిజర్వాయర్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా వృద్ధాప్య పింఛను రూ. 4000 ఇవ్వటం లేదన్నారు. అనంతరం రైతు సేవ కేంద్రం, గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బేతపూడి విజయ శేఖర్,బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కంతేటి బ్రహ్మయ్య,టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన జిలాని,ఎంపీడీవో కే.సమతా వాణి తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్‌కు గవర్నర్ అబ్దుల్ నజీర్



**మాచర్ల అక్టోబరు 18 ( లక్ష్యం న్యూస్ )**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ శనివారం నాగార్జున సాగర్ పర్యటనకు విచ్చేశారు. పర్యటన సందర్భంగా పల్నాడు జిల్లా యంత్రాంగం ఆయనకు ఘన స్వాగతం పలికింది.మర్యాదపూర్వక సమావేశం: తెలంగాణ రాష్ట్రంలోని నాగార్జున సాగర్ హిల్కాలనీ వద్ద గల బీసీ హాస్టల్‌లోని హెలిప్యాడ్ వద్ద గవర్నర్ ప్రత్యేక హెలికాప్టర్‌లో దిగారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లా ఎస్పీ వై. కృష్ణారావు, ఆర్డీఓ మురళి, తాసిల్దార్ కిరణ్‌కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలతో గవర్నర్‌కు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. జిల్లా అధికారులు గవర్నర్‌తో కొద్దిసేపు చర్చించి, ఆయన పర్యటన ఏర్పాట్లను వివరించారు.



## తరగతి గదుల ఆధునికరణకు పూర్వ విద్యార్థి వితరణ



**గుంటూరు అక్టోబర్ 18 లక్ష్యం ప్రతినిధి**

తన ఉన్నతికి కారణమైన పాఠశాలకు 12 లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఫోనిక్స్ కంపెనీ అధినేత కొల్ల మధు అన్నారు. శనివారం పట్టాభిపురంలోని పట్టాభిపురం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .ప్రిన్సిపల్ కుటుంబరావు ఆధ్వర్యంలో జరిగిన సభలో మధుతో పాటు ఆయన తల్లిదండ్రులు పాల్గొన్నారు .ఈసందర్భంగా ఫోనిక్స్ సంస్థ అధినేత ,పూర్వ విద్యార్థి అయిన మధు మాట్లాడారు. 1987లో తాను పదో తరగతి చదివానని తన ఉన్నతికి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులే కారుకులని చెప్పారు. క్రమశిక్షణతో తనకు విద్యను అందించి తన ఉన్నతికి కారణమయ్యారని అన్నారు. నాటి పాఠశాల రోజులను ఆయన గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల విద్యాప్రగతికి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తన వంతు చేయు తఅందిస్తానని మధు ఆయన తల్లిదండ్రులు ప్రకటించారు. అలాగే సమర్ధనం సంస్థ అధ్యక్షులు పరమహంస మాట్లాడారు. పూర్వ విద్యార్థి అయిన మధు 12 లక్షల విరాళం ఇవ్వడం అభినందనీయమన్నారు. అలాగే ఇతర పూర్వ విద్యార్థులంతా తమ పాఠశాల ఉన్నతి కోసం, విద్యార్థుల ప్రగతి కోసం మరింత చేయూతనందించి సామాజిక సేవ భావాన్ని చాటాలని పిలుపునిచ్చారు. అలాగే మధుమాతృమూర్తి, హై స్కూల్ కళాశాల కమిటీ అధ్యక్షులు శివరాం ప్రసాద్ మాట్లాడారు.

## నేడు త్రిపురనేని రామస్వామి పురస్కారాల సభ

### మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు

ఈరోజు సాయంత్రం ఐదు గంటలకు కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి పురస్కారాల ప్రదాన సభ జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో సాయంత్రం ఐదు గంటలకు సాహితీ విమర్శకులు కవి డాక్టర్ కోపి కోటేశ్వరరావు రాజకీయ, సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లుకు 2020 సంవత్సరానికి గాను పురస్కారాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కేసు లక్ష్మణరావు అధ్యక్షోపన్యాసం చేస్తారని ప్రధాన వక్తలుగా సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య, రిటైర్డ్ అయ్యే అధికారి పి.వి.,రమేష్, ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్,టిటిడి బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, డాక్టర్ మూకిరి సుధలు పాల్గొనే ఈ సభకు కవులు, కళాకారులు, సాహితీ మిత్రులు, అభిమానులు పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన

### 26 మందికి జరిమానాలు-సీ.ఐ బాబీ



**లక్ష్యం న్యూస్( నాయుడుపేట-) అక్టోబర్ 18**

నాయుడుపేట పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 26 మంది పై కేసుల నమోదు చేయడంతో నాయుడుపేట సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జరిమానాలు విధించినట్లు నాయుడుపేట పట్టణ సిఐ బాబి తెలిపారు.ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున 26 మందికి రెండు లక్షల అరవై వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు.మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతో పాటు జైలు శిక్ష పడుతుందని సిఐ బాబి అన్నారు.వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.

## సెయింట్ఆన్స్ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు






**యడ్లపాడు అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

స్థానిక సెయింట్ ఆన్స్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినులు ఆలపించిన పాటలు, ప్రదర్శించిన నృత్యాలు ఆహూతులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ గాయని బెల్లంకొండ భారతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి, విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బెల్లంకొండ భారతి బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రీతి మాట్లాడుతూ సాంస్కతిక కార్యక్రమాలు విద్యార్థినుల్లో దాగి ఉన్న సజనాత్మక, ప్రతిభను వెలికితీస్తాయన్నారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమంలో సిస్టర్స్ జ్ఞానమేరి, రోజా, స్టార్, శాంతతో పాటు అధ్యాపకులు షేక్ అబ్దుల్ జబ్బార్, షైదు, సాగర్, సునీల్, అమని, దీపిక సిబ్బంది పాల్గొన్నారు.

## విజయసాయిరెడ్డి యాక్టివ్ పాలిటిక్స్...

**నెల్లూరు, అక్టోబరు 18, (లక్ష్యం న్యూస్)**

మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యేందుకు సిద్ధమవుతున్నారన్న ప్రచారం జరుగుతుంది. రాజకీయాలకు సన్యాసం చెప్పి తాను వ్యవసాయం చూసుకుంటానని చెప్పిన విజయసాయిరెడ్డికి తిరిగి పాలిటిక్స్ పై మోజు పెరిగిందంటున్నారు. ఆయన తన అత్యంత సన్నిహితుడితో కలసి మాట్లాడినప్పుడు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిసింది. అయితే వైసీపీకి రాజీనామా చేసిన విజయసాయిరెడ్డి బీజేపీలో చేరే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్న ప్రచారం జరిగింది. కానీ సాయిరెడ్డి ఇప్పటి వరకూ ఆ పార్టీలో చేరలేదు. బీజేపీ అయినా ఆయనను కాదనుకుని ఉండాలి. లేకుంటే అది ప్రచారానికే పరిమితమయి ఉండాలి. కానీ విజయసాయిరెడ్డి ఇప్పుడు ఏ పార్టీలో చేరతారన్నది ఆసక్తికరంగా మారింది. వైసీపీలో చేరే అవకాశాలు ఎంత మాత్రం లేదు. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ మద్యం కేసులో విజయసాయిరెడ్డి ఇచ్చిన లీకులు కావచ్చు. తర్వాత వైఎస్ షర్మిలతో భేటీ అవ్వడంతో జగన్ పార్టీలోకి రీఎంట్రీ అనేది జరగని పని అని అందరూ అభిప్రాయపడుతున్నారు. అందులో వైఎస్ జగన్ విషయంలో సాయిరెడ్డిని తిరిగి చేర్చుకునేది ఉండకపోవచ్చు. విజయసాయిరెడ్డి చెప్పిన తర్వాత ఏపీ మద్యం కేసులో రాజ్ కేసిరెడ్డి పేరు బయటకు రావడంతో పాటు పలు రకాల ఆరోపణలు చేయడం, జగన్ పై కోటరీ అంటూ విమర్శలు చేయడంతో విజయసాయిరెడ్డిని జగన్ పార్టీలోకి తిరిగి చేర్చుకునే అవకాశాలుండకపోవచ్చు. ఇక విజయసాయిరెడ్డి టీడీపీలో చేరాలనుకున్నప్పటికీ బహుశా చంద్రబాబు నాయుడు అంగీకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ తో పాటు పార్టీపైన చేసిన విమర్శలను క్యాడర్ ఎవరూ మర్చిపోలేదు.

## అభివృద్ధిని చూసి తెలుగుదేశం లో చేరిన వైయస్సార్సీపి ఎంపీటీసీలు





**పెదకాకాని, అక్టోబర్18. లక్ష్యం న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రజల రాజధాని అమరావతి అభివృద్ధి చూసి పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో పెదకాకాని మండలం 14 నెలల నుంచి జరుగుతున్న అభివృద్ధి చూసి పెదకాకాని గ్రామం ఎంపీటీసీలు షేక్ గుల్జార్ బేగం , మాతంగి నిర్మల, ఆగతావరప్పాడు గ్రామం ఎంపీటీసీ కుంచాల కోటిరెడ్డి శనివారం ఉదయం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ నాయకత్వంలో పొన్నూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై గత ప్రభుత్వంలో ఎన్నికైనప్పటికీ ఎలాంటి అభివృద్ధి జరగలేదు మమ్మల్ని ఎన్నుకున్న ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదు వారికి న్యాయం చేయాలంటే సరైన నాయకత్వం కింద మేము నడవాలి అని సదుద్దేశంతో మా మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలంటే ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. గత ప్రభుత్వంలో అవినీతి అరాచకం తప్ప ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వలివేటి మురళి, దర్శి భాస్కరరావు, కుక్కల మల్లికార్జునరావు,ఆత్మకూరు వెంకటేశ్వర్లు, లింగంగుంట సాల్మన్ రాజు, తాళ్ల శ్రీనివాసరావు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యరశ్మితో ఉచిత విద్యుత్

### రాయితీపై సోలార్ రూఫ్‌టాప్‌లు ప్రధానమంత్రి సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజనపై మాచర్లలో అవగాహన



**మాచర్ల రూరల్ : ( లక్ష్యం న్యూస్ )**

గృహవినియోగదారులకు విద్యుత్తు బిల్లుల భారాన్ని తగ్గించి, ఉచిత విద్యుత్తును అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రధానమంత్రి సూర్యఘర్-ముఫ్త్ బిజిలీ యోజన' పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింగయ్య పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పథకం ద్వారా ఇంటి పైకప్పులపై సోలార్ రూఫ్‌టాప్‌లను రాయితీతో నిర్మించుకుని, నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పొందే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

**'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్'పై అవగాహన ర్యాలీ**

ఈ పథకంపై పట్టణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్' పేరుతో నిర్వహించిన ఈ ప్రచారంలో భాగంగా, విద్యుత్ శాఖ కార్యాలయం నుంచి రింగ్ రోడ్డు మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ శాఖ సిబ్బంది, ఇతర ఉద్యోగులు, స్థానిక యువత ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం, బస్టాండ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడి, ప్రధాని సూర్యఘర్ పథకం యొక్క ప్రయోజనాలను, దరఖాస్తు విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఈఈ సింగయ్య మాట్లాడుతూ, ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకుంటే, అవసరానికి మించిన విద్యుత్తును డిస్కాం (విద్యుత్ పంపిణీ సంస్థ)కు విక్రయించి అదనపు ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు. 2 కిలోవాట్ల సామర్థ్యం వరకు 60 శాతం, 2 నుంచి 3 కిలోవాట్ల మధ్య సామర్థ్యానికి 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యుత్తు బిల్లుల నుంచి విముక్తి పొందాలని కోరారు. ఈ పథకం అమలుకు, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణపై రోటరీ అవగాహన సదస్సు, వైద్య శిబిరం



**మాచర్ల : (లక్ష్యం న్యూస్)**

మాచర్ల మండాది రోడ్డులోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు రోటరీ క్లబ్ మాచర్ల ఆధ్వర్యంలో గురువారం "ఆరోగ్య సమస్యలు-వాటి సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. రోటరీ జిల్లా 3150 డైరెక్టర్ డాక్టర్ కొండవీటి రామకోటయ్య గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

**ముఖ్య అతిథుల ప్రసంగం:**మండల విద్యాశాఖ అధికారి అల్లి సురేష్ ముఖ్య అతిథిగా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ గోల్డ్ దివాకర్, మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... "ఆరోగ్యమే మహాభాగ్యం" అని, విద్యార్థులందరూ బాగా చదువుకొని, ఉజ్వల భవిష్యత్తును, ఆనందకరమైన జీవితాన్ని పొందాలని ఆకాంక్షించారు. ఉన్నత స్థితికి చేరుకోవడానికి మంచి మార్గాలను పాఠశాల స్థాయి నుండే అన్వేషించాలని సూచించారు.

**పాఠశాల ప్రిన్సిపాల్ అభినందనలు:**పాఠశాల అభివృద్ధికి, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు రోటరీ క్లబ్ మాచర్ల అందిస్తున్న సహకారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ కవిత గారు కొనియాడారు. విద్యార్థినుల పట్ల రోటరీ క్లబ్ చూపించిన శ్రద్ధకు అభినందనలు తెలియజేశారు.

**ఉచిత వైద్య పరీక్షలు:**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆప్తమాలజీ నిపుణురాలు డాక్టర్ శ్రీమతి లావణ్య, గైనిక్ నిపుణురాలు ఎం. మరియా సాగర్ రాణి, ఈఎన్‌టీ నిపుణురాలు శ్రీమతి ఎం. రేవతి, జనరల్ ఫిజీషియన్ మంద వంశీ, చిన్న పిల్లల డాక్టర్ మూడావత్ దశరథ్ చౌహాన్, దంత వైద్యులు కొండవీటి లలిత్ కిరణ్, మరియు ప్రత్యేక విభాగాల అధిపతి డాక్టర్ కొండవీటి రామకోటయ్య గార్లు విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. సుమారు రూ. 40,000/- విలువైన ఉచిత మందులను పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (PHC) కు చెందిన ఏఎన్ఎం (ANM) లచే విద్యార్థులకు రక్త పరీక్షలు కూడా నిర్వహించారు.

**ప్రశంసించిన ఉపాధ్యాయులు:** ఇటువంటి కార్యక్రమాలు బలహీన వర్గాల విద్యార్థులకు ఎంతో మేలు చేస్తాయని, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కలిగించేందుకు కృషి చేయాలని పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు కోరారు.

ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్, సెక్రటరీ ఆలేటి కోటేశ్వరరావు మరియు సీనియర్ రోటేరియన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్లో గంజాయి ధ్వంసం





**యడ్లపాడు అక్టోబర్ 18 లక్ష్యం న్యూస్**

ఏలూరు ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ పర్యవేక్షణలో ఏలూరు జిల్లాలో 22 పోలీస్ స్టేషన్లలో నమోదైన 59 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 3403.753 కేజీల గంజాయిని మండల పరిధిలోని జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్ లో ధ్వంసం చేశారు.ధ్వంస ప్రక్రియలో అధునాతన పద్ధతులు ఉపయోగించి, తక్కువ కాలుష్యంతో గంజాయిని నశింపజేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణపై పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు అడిషనల్ ఎస్పీ నక్క సూర్య చంద్రరావు, జగ్గారెడ్డిగూడెం ఎస్ డి పి ఓ యు.రవి చంద్ర, డి సి ఆర్ బి సీఐ మొహమ్మద్ హబీబ్ బాషా, ఏలూరు I టౌన్ సీఐ జి. సత్యనారాయణ, పెదవేగి సీఐ సిహెచ్. రాజా శేఖర్, జీలుగుమిల్లి సీఐ బి. వెంకటేశ్వరావు, చింతలపూడి సీఐ టి. క్రాంతి కుమార్, ఎడ్లపాడు ఎస్ ఐ శివరామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ భీమడోలు మండలం ఎన్. భరత్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ దెందులూరు ఏ. శ్రీనివాసరావు, సిబ్బంది, జిందాల్ అర్బన్ వేస్ట్ మానేజ్మెంట్ ప్రెసిడెంట్ ఎం. వి చారి అండ్ టీమ్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన - నాణ్యతలో రాజీ పడొద్దు

### మాచర్ల గౌరవ శాసన సభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారు వెల్దుర్తి మండల కేంద్రంలో పర్యటన




**మాచర్ల (లక్ష్యం న్యూస్ )**

వెల్దుర్తి: మండల కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మాచర్ల గౌరవ శాసన సభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారు మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మండలంలోని ప్రధాన కూడళ్లలో చేపడుతున్న రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించి, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం ప్రజావసరాల దృష్ట్యా మంజూరు చేసిన ఈ అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా, అత్యుత్తమ ప్రమాణాలతో పూర్తి చేయాలి. నాణ్యత విషయంలో ఎక్కడా లోపం ఉన్నా ఉపేక్షించేది లేదు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఆలస్యం జరగకూడదు," అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అధికారులను ఆదేశించారు. వెల్దుర్తి కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# అమెరికాకు భారీగా తగ్గిన ఎగుమతులు

**హైదరాబాద్, అక్టోబరు 18, (లక్ష్యం న్యూస్)**

ఒకప్పుడు అమెరికా ప్రయాణం అంటే ఎంతో ఇష్టపడిన వారు.. ఇప్పుడు భయపడి పోతున్నారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాల భయంతో అక్కడికి వెళ్లి ఎందుకు చాలామంది నిరాసక్త వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భారత్ నుంచి ఎగుమతి అయ్యే వస్తువులపై 50% టాక్స్ విధించినట్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ టాక్స్ బాధ ఎందుకు అని.. కొందరు ఎగుమతులు చేయడం లేదు. ఇందులో భాగంగా గత ఏడాది కంటే ఇప్పుడు ఎగుమతుల శాతం భారీగా పడిపోయింది. భారత్ నుంచి అమెరికాకు ఆభరణాలు, ఔషధ ఉత్పత్తులు, టెక్స్టైల్ అండ్ గార్మెంట్లు, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, వ్యవసాయ ఆహార ఉత్పత్తులు వంటివి ఎగుమతి అవుతూ ఉంటాయి. అయితే గత ఏడాది కంటే ఇప్పుడు ఎంతవరకు తగ్గింది? అనేది తెలుసుకుందాం..2024 సంవత్సరంలో భారత్, అమెరికాల మధ్య 79.44 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు సమాచారం. అయితే గత ఏడాది కంటే ఇప్పుడు అమెరికాకు ఎగుమతుల శాతం తగ్గినట్లు తెలుస్తోంది. 2024 ఆగస్టు నెలలో భారత్ నుంచి అమెరికాకు 6.86 మిలియన్ డాలర్లు ఉండగా.. 2025 ఆగస్టు నెలలో 6.86 డాలర్లు కొనసాగింది. అయితే ఎగుమతుల శాతం గత ఏడాది కంటే ఇప్పుడు 7.15 శాతం పెరిగింది. 2024 సెప్టెంబర్ నెలలో భారత్ నుంచి అమెరికాకు 5.46 బిలియన్ డాలర్లు ఉండగా.. 5.46 బిలియన్ డాలర్గా నమోదయింది. అయితే గత ఏడాది సెప్టెంబర్ తో పోలిస్తే ఈ ఏడాది సెప్టెంబర్ 11.7 శాతం ఎగుమతులు తగ్గాయి. ఆగస్టు 27 నుంచి డోనాల్డ్ ట్రంప్ ఎగుమతులపై 50 శాతం సుఖాలు విధించిన నేపథ్యంలో ఎగుమతుల శాతం తగ్గిపోయింది.భారత్ నుంచి అమెరికాకు అనేక రకాల వస్తువులు ఎగుమతులు అవుతూ ఉంటాయి. భారత ఔషధ కంపెనీలో సుమారు 40 శాతం వరకు అమెరికాకే వెళ్తాయి. అమెరికా రిటైల్ మార్కెట్లో భారత టెక్స్టైల్ కు స్థిరమైన డిమాండ్ ఉంది. అందుకే ఇక్కడ ఉత్పత్తి అయిన రెడీమేడ్ వస్త్రాలు, కాటన్, సిల్కు ఉత్పత్తులు ఎక్కువగా అమెరికాకు వెళ్తుంటాయి. అలాగే భారతదేశానికి చెందిన ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో వంటి సంస్థలు అమెరికా కంపెనీలకు భారీగా సేవలు అందిస్తూ ఉంటాయి. సాఫ్ట్వేర్ తో పాటు ఐటీ కన్సల్టింగ్ సేవలను కూడా అమెరికా వినియోగించుకుంటుంది. ఇక భారత్లో ఉత్పత్తి అయిన ఆటోమొబైల్ భాగాలు, యంత్రాలు, విద్యుత్ పరికరాలు అమెరికాకు ఎక్స్పోర్ట్ అవుతూ ఉంటాయి.భారత్ వ్యవసాయ



ఆధారిత దేశం అని తెలిసిన విషయమే. దీంతో ఇక్కడ ఉత్పత్తి అయిన వ్యవసాయ ఆధారిత వస్తువులు అమెరికాకు ఎక్కువగా వెళుతుంటాయి. వీటిలో బాస్మతి బియ్యం, మసాలాలు, మిరియాలు, టీ కాఫీ వంటి వాటితోపాటు సముద్రపు చేపలు, ఫ్రాన్స్ ఎక్కువగా ఎక్స్పోర్ట్ అవుతూ ఉంటాయి. అలాగే మొబైల్ భాగాలు, సర్క్యులేట్ బోర్డులు కూడా అమెరికా భారత్ నుంచి తెప్పించుకుంటుంది. అయితే భారత్కు చెందిన అన్ని వస్తువులపై అమరిక 50% సుంకాలు విధించిన తర్వాత వీటి ఎగుమతులు తగ్గిపోయాయి.

# కొండాను కాపాడిన బీసీ నినాదం

**వరంగల్, హైదరాబాద్, అక్టోబరు 18, (లక్ష్యం న్యూస్)**

తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో ఇరుక్కోవడం, తర్వతా ఆ వివాదం సద్దుమణగడం కొంతకాలం నుంచి రివాజుగా మారింది. అయితే, మాజీ ఓఎస్డీ సుమంత్ వ్యవహారం ఆమె పదవీ గండం వరకు దారి తీసింది. సీఎం రేవంత్ రెడ్డి మంత్రి వదవి నుండి సురేఖ ను తప్పించాలన్న గట్టి పట్టుదలతో ఉన్నారన్న వార్తలు వచ్చాయి. ఇదే పరిస్థితుల్లో కొండా సురేఖ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ పిలిచి మాట్లాడడం జరిగింది. మాజీ ఓఎస్డీ సుమంత్ దక్కన్ సిమెంట్ ప్రతినిధులను గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలు వచ్చాయి. ఇదే క్రమంలో సుమంత్ ను విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ పోలీసులు కొండా సురేఖ నివాసానికి రావడం, అక్కడ సురేఖ కుమార్తే సుష్మిత వారిని అడ్డగించడం జరిగింది. ఈ సందర్భంలో సుష్మిత సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. గతంలోను సినీ ప్రముఖుడిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మంత్రులతోను, వరంగల్ జిల్లా నేతలతోను ఉన్న విభేధాలు కారణంగా ఆమెను పదవి నుండి తొలగిస్తారన్న ప్రచారం బాగా సాగింది. ఏకంగా తనపైన, తన కుటుంబ సభ్యులపైన క్యాబినెట్ మంత్రిగా ఉండి కొండా సురేఖ, ఆమెతో పాటు సుష్మిత ఎలా వాఖ్యలు చేస్తారని సీఎం ఇతర మంత్రుల వద్ద వాపోయినట్లు సమాచారం. ఏ చర్య తీసుకోకుండా ఉంటే అది తన సమర్థత పైన, తన విశ్వసనీయతపైన అది ప్రభావం చూపిస్తుందని హై కమాండ్ తో కూడా వాదించినట్లు తెలిసింది.హైకమాండ్ సైతం పలు మార్లు వివాదాల్లో కొండా సురేఖ పేరు వినపడటం తమకు తలనొప్పిగా ఉందన్న అభిప్రాయంలో ఉన్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి. కొండా సురేఖ ఇంటి వద్ద భద్రత తగ్గించడం, ఆమె శాఖ ఫైళ్లన్నింటిని సీఎం తెప్పించారన్న వార్తలు వచ్చాయి. ఇక వేటు మంత్రి పదవి నుండి కొండా సురేఖ ను తొలగించడం ఖాయమన్న వార్తలు వచ్చాయి. అయితే ఆ తర్వాత సీన్ మారిపోయింది. కొండా వివాదం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ ల వద్దకు చేరింది. క్యాబిటెన్ మీటింగ్ ఉన్నప్పటికీ కొండా సురేఖను పార్టీ అధిష్టానం పిలిచి ఈ వివాదంపై చర్చించింది. ఈ వివాదాన్ని తాను హైకమాండ్ కే వదిలేస్తున్నానని, వారే దీన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆ సమావేశం ముగిసాక మీడియా ముందు తెలిపింది. వేటు తప్పదన్న తరుణంలో కొండా సురేఖను రెండు కారణాలు కాపాడాయని తెలుస్తోంది.హిందుత్వ ఎజెండాతో బీ?జేపీ దేశంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకుంటుంటే, దానికి విరుగుడుగా



కాంగ్రెస్ పార్టీ బీసీ నినాదం ఎత్తుకుంది. అందుకు తొలి ప్రయోగ శాల తెలంగాణ రాష్ట్రం అయింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. కోర్టుల్లో ఇది నానుతున్నా ప్రజల్లోకి మాత్రం బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పెద్ద ఎత్తును ఆ పార్టీ తీసుకెళ్తోంది. రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో ఈ బీసీ మంత్రం తమ పార్టీని కేంద్రంలోను, అధికారంలోను తీసుకువస్తుందన్న ఆశతో హస్తం నేతలు ఉన్నారు. ఈ క్రమంలో క్యాబినెట్ లో బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను తొలగిస్తే పార్టీకి చెడ్డ పేరు వస్తుదంన్న ఆలోచనతో రేవంత్ రెడ్డి పట్టుబట్టినా అధిష్టానం మాత్రం నో చెప్పినట్లు సమాచారం.బీసీ నినాదంతో కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా చర్చ లేవనెత్తుతుంటే క్యాబినెట్ లో ఉన్న బీసీ మహిళా మంత్రిని తొలగిస్తే అది మరింత వివాదం అవుతుందన్న ఆలోచనలో హైకమాండ్ పెద్దలు ఉన్నట్లు అర్థం అవుతుంది. కొండా సురేఖను తొలగిస్తే రాష్ట్రంలో అతిపెద్ద సామాజిక వర్గం బీసీలే. ఈ తొలగింపు వ్యవహారం వారికి పార్టీపై నెగిటెవ్ సంకేతాలు పంపుతుందన్న నిర్ణయానికి కాంగ్రెస్ పెద్దలు వచ్చినట్లు సమాచారం. కొండా సురేఖను పదవి నుండి తొలగిస్తే బీసీలపై ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అన్న విమర్శను బీసీ సంఘాల నుండి అటు ప్రతిపక్షాల నుండి ఎదుర్కొకక తప్పని పరిస్థితి వస్తుందన్న భయంతోనే కాంగ్రెస్ హైకమాండ్ రేవంత్ రెడ్డి పట్టుబట్టినా వద్దని వారించినట్లు సమాచారం.మరో వైపుఈ వివాదాన్ని ఇప్పటికే కొండా సురేఖ వర్గీయులు బీసీ వర్సెస్ రెడ్ల మధ్య పోరుగా అభివర్ణించడాన్ని కూడా అధిష్టానం దృష్టికి వచ్చి కొండా సురేఖపై ఎలాంటి చర్యకు పచ్చజెండా ఊపలేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. దాంతో పాటు మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రతీ చోట మాట్లాడుతోంది. అలాంటిది క్యాబినెట్ నుండి మహిళను తప్పించడం కూడా మహిళలకు తప్పుడు సంకేతాలు పంపుతుందన్న ఆలోచన పార్టీ పెద్దలు చేసినట్లు హస్తం ముఖ్య నేతలు చెబుతున్నారు. ఇన్ని మైనస్ పాయింట్లు ఉండటంతో ఈ వివాదానికి ప్రస్తుతం ఫుల్ స్టాప్ పెట్టాలని పార్టీ హైకమాండ్ సీఎం రేవంత్ కు, మంత్రి కొండా సురేఖకు సర్దిచెప్పినట్లు చెబుతున్నారు.బీసీ మంత్రి కావడం వల్ల కొండా సురేఖను పదవి నుండి తప్పించకపోవడానికి ప్రధాన కారణం అయితే, రెండో కారణం కొండా సురేఖ కుమార్తె సుష్మిత వ్యాఖ్యలు కూడా ప్రధాన కారణంగా మారింది. మాజీ ఓఎస్డీ సుమంత్ గన్ పెట్టి బెదిరించారన్న ఆరోపణలపై ఆమె మీడియా ముందు మాట్లాడుతూ ఈ వివాదంలోకి సీఎం రేవంత్ రెడ్డిని లాగడం ఇక్కడ కీలక మలుపుగా చెప్పవచ్చు. పోలీలుసులు చెబుతున్నట్లు సుమంత్ గన్ తో బెదిరించిన వ్యవహారం అంతా సీఎం సన్నిహితుడైన రోహిన్ రెడ్డి కార్యాలయంలోనే జరిగింది మీడియా ముందు చెప్పడంతో దీంట్లో సీఎం ను భాగస్వామ్యుడ్ని చెసినట్లయింది. సీఎం రేవంత్ రెడ్డినే గన్ ఇచ్చి పంపారు అన్న వ్యాఖ్యలు తెలంగాణ వ్యాప్తంగా చర్చకు దారి తీసింది. అంతే కాకుండా సీఎం సోదరులు దందాలు చేస్తున్నారని, వారికి పోలీస్ భద్రత ఎందుకన్న సుష్మిత వ్యాఖ్యలు సీఎంను ఇరకాటంలో పడవేశాయి. అంతే కాకుండా ఢిల్లీలో తన తల్లిని పార్టీ అధ్యక్షుడు ఖర్గే ముందే అవమానించారని చెప్పడం కూడా కొన్ని వర్గాల్లో కొండా సురేఖకు సింపతీని అందిచాయి.సుమంత్ వ్యవహారం సాగదీసి విచారణ జరిపితే అక్కడ రోహిన్ రెడ్డి పైన కూడా విచారణ జరపాలన్న డిమాండ్ కొండా వర్గం నుండి రావచ్చు. ఇది రాజకీయంగా సీఎంకు ఇబ్బదికరంగా మారవచ్చు అన్న కారణంతో హై కమాండ్ కూడా దీన్ని ఇంతటితో వదిలేయాలని ఇరు వర్గాలకు చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డే తన తల్లిపై కుట్రకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించడంతో అటు ప్రజల్లోను సీఎం రేవంత్ వ్యవహారంపై ఆలోచించక తప్పని పరిస్థితి ఏర్పడింది. మరో వైపు మంత్రి పదవి నుండి తప్పించడానికి రెడ్డి మంత్రులు కుట్ర చేస్తున్నారన్న మరో ప్రధాన ఆరోపణ రాష్ట్రంలో కుల పంచాయతీకి తెరలేపినట్లయింది. ఇదే కాకుండా టెండర్ల విషయంలోను తమ వర్గానికి అప్పగించడంలో మంత్రులు జోక్యం చేసుకుంటున్నారన్న అంశాన్ని కూడా సుష్మిత మీడి?య ముందు చెప్పడం పార్టీకి ఇబ్బంది కలిగించేలా పరిణమించాయి. ఈ క్రమంలోనే కొండా సురేఖ మీడి?య ముందు మాట్లాడుతుందని సమాచారం బయటకు రాగానే దీన్ని ఇంతటితో ఆపకపోతే పార్టీకి చెడ్డపేరు రావడం ఖాయమన్న ఆలోచనలతో హైకమాండ్ రంగంలోకి దిగింది. పార్టీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ ఇరు వర్గాలకు సర్దిచెప్పి ప్రస్తుతానికి వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టడం జరిగింది.అయితే ఏది ఏమైనా కొండా సురేఖ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి మధ్య తగాదా ప్రభుత్వంలోని లుకలుకలను బయటపెట్టింది. మంత్రుల మధ్య విబేధాలు ఈ వ్యవహారంతో రచ్చకెక్కాయి. అవినీతి, బెదిరింపులు జరుగుతున్నాయన్న మచ్చ కాంగ్రెస్ సర్కార్ పై పడింది.

# జూబ్లీహిల్స్ పోల్స్ ఆసక్తికరం

**హైదరాబాద్, అక్టోబరు 18, (లక్ష్యం న్యూస్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతుంది. ఇప్పటికే నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంకా మూడేళ్లు సమయం ఉండటంతో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజల వద్దకు వెళుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత, బీజేపీ అభ్యర్థిగా దీపక్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. అయితే ఈ ఉప ఎన్నికల్లో గెలుపు రెండు పార్టీలకు ఎక్కువ అవసరంగా కనిపిస్తుంది. ప్రధానంగా అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ లకు ఈ గెలుపు అవసరం అని ఆ మేరకు నాయకులు శక్తివంచన లేకుండా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.... బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కావడంతో ఉప ఎన్నికల్లోనూ తమ స్థానాన్ని నిలబెట్టుకోవాలని ఆ పార్టీ ప్రయత్నిస్తుంది. అందుకే మరణించిన మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు లభించకపోతే తాము ప్రభుత్వం చేసే ఆరోపణలకు విలువ ఉండదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నే కోరుకుంటున్నారన్న సంకేతాలు వెళతాయని భావించి అది కొంత వేగంగానే ప్రచారాన్ని నిర్వహిస్తుంది. బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందంటూ వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతున్నారు. మాజీ మంత్రులందరూ రంగంలోకి దిగారు. ఇప్పటికే బస్తీల్లో సభలు పెడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బుల్ డోజర్ వస్తుందంటూ కేటీఆర్ హెచ్చరిస్తున్నారు... మరొకవైపు కాంగ్రెస్ పార్టీకి కూడా ఇది సవాల్ గా మారింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బాధ్యతను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముగ్గురు మంత్రులకు అప్పగించారు.మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటిస్తున్నారు. నవీన్ యాదవ్ కుటుంబానికి బస్తీల్లో ఉండే పట్టుతో గెలుపు ఖాయమని భావిస్తున్నప్పటికీ సెంటిమెంట్ భయం కాంగ్రెస్ ను వెంటాడుతుంది. మంత్రులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎన్నికల వేళ రెండు మూడు సభల్లో పాల్గొనే అవకాశముందని అంటున్నారు. కాంగ్రెస్ కు ఈ ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకం. ఎందుకంటే ప్రజల్లో ఏ మాత్రం ఆదరణ చెక్కు చెదరలేదని చెప్పుకోవడానికి ఈ ఎన్నికల్లో గెలుపు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను సీరియస్ గా తీసుకుంది. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ప్రచారంలో పాల్గొంటున్నారు. కిషన్ రెడ్డి ఎలాగైనా తన సన్నిహితుడైన దీపక్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. కిషన్ రెడ్డితో పాటు కేంద్ర మంత్రులు మరికొందరు కూడా రానున్న కాలంలో ప్రచారానికి వచ్చే అవకాశముందని అంటున్నారు. ఈ ఉప ఎన్నికల్లో గెలిచి కేంద్ర ప్రభుత్వ సాయంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నియోజకవర్గాన్ని పట్టించుకోలేదని, తమను గెలిపిస్తే ఖచ్చితంగా కేంద్ర



ప్రభుత్వ ప్రాజెక్టులు, నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని చెపుతున్నారు. మరి మూడు పార్టీల్లో చివరకు గెలుపు ఎవరిదన్నది వచ్చే నెల 14వ తేదీన తేలనుందిభారీగా పట్టుబడుతున్న నగదుజూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నేపథ్యంలో కట్టుదిట్టంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తనిఖీలను ఎన్నికల అధికారులు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుంచి నేటి వరకూ నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న కోటి రూపాయలకు పైగా నగదు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.టోలి చౌకీ వద్ద 10 లక్షల రూపాయల నగదు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక నేపథ్యంలో నేడు నామినేషన్ ల స్వీకరణ కార్యక్రమం నాలుగో రోజు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకూ ప్రధాన పార్టీల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ వేశారు.

# మోపిదేవి దారెటు

**గుంటూరు, అక్టోబరు 18, (లక్ష్యం న్యూస్)**

మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ రాజకీయంగా తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్లయింది. గత కొన్ని నెలల నుంచి మోపిదేవి మాట కూడా వినిపించడం లేదు. రాజ్యసభ సభ్యుడిగా ఉండాల్సిన మోపిదేవి వెంకటరమణ రాజీనామా ఇప్పుడు ఖాళీగా గోళ్లు గిల్లుకుంటూనే ఉన్నారు. మహా అయితే.. రానున్న కాలంలో ఎమ్మెల్సీ పదవి దక్కుతుందేమో కానీ.. టీడీపీ ప్రభుత్వంలో మోపిదేవి వెంకటరమణకు మంత్రి పదవి దక్కడం మాత్రం జరిగే పని కాదు. అందులోనూ రేపల్లెలో తన చిరకాల ప్రత్యర్థి అనగాని సత్యప్రసాద్ ఉన్నప్పుడు మోపిదేవిని బొట్టు పెట్టి పిలిచి మంత్రి పదవి ఇచ్చే అవకాశం ఎంతమాత్రం లేదు. ఇంతోటి దానికి ఎందుకు రాజీనామా చేసి పార్టీ మారారంటూ అనుచరులే ప్రశ్నిస్తున్నారు.. ఇక రేపల్లె నియోజకవర్గంలోనూ వేలు పెట్టే అవకాశం కూడా మోపిదేవి వెంకటరమణకు గాని, ఆయన అనుచరులకు గాని లేదు. అది అనగాని అడ్డా కావడంతో మోపిదేవి నామమాత్రపు నేతగానే మిగిలిపోయారు. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా ఉన్న మోపిదేవి వెంకటరమణ తన పదవికి రాజీనామా చేశారు. రాజ్యసభకు రాజీనామా చేసి ఆయన ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలని భావించారు. కొన్ని నెలల నుంచి మోపిదేవి వెంకటరమణ పదవి కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకూ ఐదు ఎమ్మెల్సీ పోస్టులు భర్తీ అయినా అందులో మోపిదేవి పేరు కనిపించలేదు. మూడు టీడీపీ, జనసేన, బీజేపీ చెరొక స్థానం తీసుకున్నా మోపిదేవి వెంకటరమణకు మాత్రం ఛాన్స్ రాలేదు. .. రానున్న ఖాళీల తర్వాత ఏదైనా మోపిదేవి వెంకటరమణకు ఛాన్స్ ఉంటే ఉండవచ్చు. కానీ ఎమ్మెల్సీకి మించి మోపిదేవి వెంకటరమణ ఎదగలేరన్నది వాస్తవం. ఎందుకంటే వైసీపీ నుంచి వచ్చిన నేత కావడంతో పాటు జగన్ కు జిగిరీ దోస్త్ కావడంతో చంద్రబాబు నాయుడు అంత తేలికగా మోపిదేవిని నమ్మే అవకాశం లేదు. రాజ్యసభ పదవి త్యాగం చేసినందుకు ఎమ్మెల్సీ పదవి దక్కే అవకాశముంది. అదీ ఒక్క ఛాన్స్ వరకూ మాత్రమే అన్నది పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. వైసీపీలో ఉన్న సమయంలో ఓడిపోయినా మంత్రిని చేసి, తర్వాత అనుకోని పరిస్థితుల్లో రాజ్యసభ పదవికి ఎంపిక చేసిన పార్టీని కాదని మోపిదేవి వెంకటరమణ సైకలెక్కి ఇప్పుడు బాధపడితే ప్రయోజనం ఏముంటుంది?

# భవిష్యత్తు దృష్ట్యా సేవలు మెరుగుపరచడమే స్మార్ట్ సిటీస్ లక్ష్యం



**చలపతి మోతడకలో విజయవంతంగా ముగిసిన జాతీయ స్థాయి సెమినార్.**

**గుంటూరు అక్టోబరు 18, (లక్ష్యం న్యూస్)**

భవిష్యత్తు కచ్చితమైన అవసరాల దృష్ట్య సేవలు మెరుగుపరచడమే స్మార్ట్ సిటీస్ లక్ష్యం అని అడ్వాన్స్డ్ ఇన్నోవేషన్స్ అంబాసిడర్,ప్రొఫెసర్ డా.మానికొండ శ్రీనివాస శేష సాయి అన్నారు. సాంకేతిక విద్యలో భారతీయ భాషలను ప్రోత్సహించడానికి ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ – వాణి (AICTE-VAANI) పథకంను ప్రారంభించింది. ఈ క్రమంలో భాగంగా చలపతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,మోతడకలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఫ్యూచర్ స్మార్ట్ సిటీ–ఇంటెలిజెంట్ మోబిలిటీ అనే అంశంపై ఈ నెల 17,18 తేదీలలో జాతీయ స్థాయి సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీస్ 7 మూల స్థంభాలైన స్మార్ట్ లివింగ్ (Smart Living),స్మార్ట్ పీపుల్ (Smart people),స్మార్ట్ ఎకానమీ (Smart Economy), స్మార్ట్ గవర్నన్స్ (Smart Governance),స్మార్ట్ మొబిలిటి‹(Smart mobility),స్మార్ట్ ఎనివిరాన్మెంట్ (Smart Environment),ల గురించి పి పి టి ద్వారా క్లుప్తంగా వివరించారు. మరొక అతిథి సీనియర్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కోయి లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల అవసరాల జీవన ప్రమాణాలు మెరుగు పరచడానికి సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగించుకొని స్మార్ట్ సిటీరూపకల్పన చేయటం జరుగుతోందన్నారు. సమర్ధవంతమైన సురక్షితమైన, స్థిరమైన వ్యవస్థలు వినియోగించి అభివృద్ధి చేయడం అన్నారు.స్మార్ట్ సిటీ నిర్మాణంలో పలు సవాళ్లు ఉన్నాయని,వాటిని అధిగమించి అనుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేయాలన్నారు. ముఖ్యంగా స్మార్ట్ సిటీ నిర్మాణంలో ప్రజా భాగస్వామ్యం, ప్రభుత్వ పారదర్శక పాలన ,ఆర్ధిక వనరులు, సాంకేతిక వినియోగం వంటి కీలక అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.ఈ పథకం కింద ఏఐసిటీఈ – ఆమోదిత సంస్థలు ప్రాంతీయ భాషలలో సెమినార్లు, సదస్సులు మరియు వర్క్షాప్‌లను నిర్వహించడానికి ఆర్థికంగా సహాయం అందిస్తుందనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా నాగ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ ఎగ్జామ్స్ డా.వి.వి. సుబ్బారావు, డీన్ ఆఫ్ ఆర్ అండ్ డి డా. పి బాల మురళికృష్ణ, ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ నాగ మల్లేశ్వరరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.రామచంద్రరావు, వివిధ విభాగాల అధిపతులు వి.సాయి శ్రీనివాస్, డి.కళ్యాణ్ కుమార్, పి.రత్నబాబు, బి.తులసి రాణి,శాంతి ప్రియ, శంకరరావు,నాగ రవి కిరణ్, హనుమత్ నాయక్, శ్రీకాంత్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో బస్సులు బంద్

**నల్గొండ (లక్ష్యం న్యూస్)**

బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బంద్ కొనసాగుతుంది. శనివారం ఉదయాన్నే అన్ని ఆర్టీసీ బస్సు డిపోల ముందు బీసీ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడంతో ఒక్క ఆర్టీసీ బస్సు కూడా రోడ్లమీదకి రాలేదు. దీంతో పలుచోట్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు వ్యక్తిగత వాహనాలతో రోడ్లమీదకు వచ్చిన వాహనదారులను నకిరేకల్ బైపాస్ రోడ్డులో టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈ కారణంగా చాలాసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నిరసనకారులు హైవే మీద టైర్లను వేసి కాల్చివేశారు. పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు.

# హోటళ్లపై కమ్యూనిస్టుల ప్రతాపం

**కరీంనగర్ (లక్ష్యం న్యూస్)**

కరీంనగర్ లో ఓపెన్ చేసిన హోటళ్ళ పై కమ్యునిస్టులు తమ ప్రతాపం చూపారు. బస్ స్టాండ్ సమీపంలోని కల్పన హోటల్, శ్వేతా హోటల్లో సిపిఐ కార్యకర్తలు ప్లేట్లు పగలగొట్టి సామాగ్రిని కింద పడేసారు. బలవంతంగా బంద్ చేయించారు.

# చెరువులో మహిళ మృతదేహం లభ్యం

**సిద్దిపేట (లక్ష్యం న్యూస్)**

ములుగు మండలం తునికిబొల్లారం అయ్యప్ప చెరువులో అనుమానాస్పద స్థితిలో మహిళా మృత దేహం లభ్యం అయింది. మృతురాలు వర్గల్ మండలం మీనాజీ పేట్ కి చెందిన మంకని బాలమణి(50) గా గుర్తించారు పోలీసులు. నల్లటి కవర్ తో కప్పి ఉన్న మృత దేహం ను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హత్య చేసి చెరువులో పడవేసినట్లుగా అనుమానిస్తున్నారు. ములుగు ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO